PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

303764

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
కాకా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

22 కే. టి. బంగారు & ఆకర్షణీయమైన
అందమైన నగలు వెండి పాత్రలు
మా సీలు
నాణ్యతకు ప్రతిరూపము
బాపాబాబు & కం.,
సీగల్ ఉత్పత్తిదారు, రత్న బజారు, మద్రాస్-3

ఉదయం *** విజయవాడ బుధవారం 11-10-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 186, 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

సాంఘిక న్యాయ కార్యక్రమాలు దెబ్బతినకుండా కీలక పరిశ్రమల రంగం అభివృద్ధి

ఎ.ఐ.సి.సి.లో ప్రణాళికా మంత్రి డి.పి.ధర్ ప్రకటన

మిశ్రమ ఆర్థిక వ్యవస్థతోపాటు, ప్రభుత్వ రంగం ఆధిపత్యం కొనసాగగలదని స్పష్టీకరణ

ఇందూ చాచానగర్, అక్టోబర్ 10: పెయిదవ ప్రణాళికలో సాంఘిక న్యాయసాధనకు ఉద్దేశించిన కార్యక్రమాలకు విఘాతం కలుగకుండా ప్రాధాన్యపు పథకాల నిర్వహణకు ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని ప్రణాళిక మంత్రి శ్రీ డి. పి. ధర్ నేడు ఎ. ఐ. సి. సి సమావేశంలో ప్రకటించారు.

1956 పారిశ్రామిక విధాన తీర్మానంలో మార్పువుండదని మిశ్రమ ఆర్థిక వ్యవస్థ కొనసాగుతుందని కూడా ఆయన తెలియజేశారు.

కొన్ని సామాజికమైన క్రమ శిక్షణలకు లోబడి వినిమయ వస్తువుల ఉత్పత్తిని ప్రయివేటు రంగానికి వదిలిపెట్టడం జరుగుతుందని, దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగం ఆధిపత్యపు పాత్ర నిర్వహించగలదని కూడా శ్రీ ధర్ వెల్లడించారు. సంయుక్తరంగాన్ని గురించి మాత్రం ఆయన ప్రస్తావించలేదు.

శ్రీ ధర్ ప్రవేశ పెట్టిన ఆర్థిక విధాన తీర్మానంపై చర్చలో పాల్గొన్న సభ్యులు ఈ అధికార తీర్మానంపట్ల మొత్తంమీద హర్షం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వ నిర్వహణ పద్ధతి, లోపాలను గురించి సభ్యుల విమర్శలు చేశారు.

యంగ్ టర్క్ నాయకుడు శ్రీ కృష్ణకాంత్ మాత్రం తీర్మానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ప్రయివేటు రంగంపై ఎక్కువ అదుపు ఉండాలని, భూమి వంపిసీ సహా భూసంస్కరణలు పూర్తి కావడానికి 1975 గడువుతేదిగా నిర్ణయించాలని కోరారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓజా తీర్మానాన్ని బలపరచారు. ఈ తీర్మానంలో విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విభాగం ప్రాముఖ్యతను కొక్కి చెబుతూ ఒక పేరాను కార్యవర్గం చేర్చింది.

ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ రూపాందించుకొన్నసందర్భంలో భారత్ ఏ సూత్రాలను దృష్టిలో పెట్టుకున్నదో అవి ఇప్పుడు కూడా వెల్లడాటు అవుతాయని ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధర్ నేడిక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో పేర్కొన్నారు.

ప్రభుత్వ రంగాన్ని బాగా విస్తరించాలని కోరుతూ, 1956 పారిశ్రామిక విధాన తీర్మానాన్ని పునరుద్ఘాటించే ఆర్థిక, విధాన తీర్మానాన్ని శ్రీ ధర్ నేడు ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రతిపాదించారు.

"మనం ఇంక ప్రణాళికకు ఎంతమాత్రం విరామం ఇవ్వబాలము. ప్రణాళికను విడిచిపెట్టే విషయం ఆలోచించే వీలు లేదు. ప్రణాళిక అభివృద్ధి పట్ల ఆశాభావంతో వుండాలి" అని ధర్ అన్నారు.

ప్రణాళికా పద్ధతిలో లోపాలు సవరించి ప్రణాళికలు మరింత అర్థవంతంగాను, ప్రజల కోర్కెలను ప్రతిబింబించేవిగాను వుండాలన్న విషయం సభ్యులు పరిశీలించాలని ఈ తీర్మానం సూచిస్తున్నది. అందుకే బహుముఖ స్థాయి ప్రణాళికకు ఈ తీర్మానం ప్రాముఖ్యత నిస్తున్నది" అని ఆయన అన్నారు

పారిశ్రామిక, వ్యవసాయిక రంగాలను దెబ్బతీస్తున్న కారణంగా ఈ చర్య గైకొనబడుతుందని ప్రణాళికా మంత్రి చెప్పారు. రానున్న 18 మాసాలలో, నిర్మాణం పూర్తి కావలసి వున్న విద్యుచ్ఛక్తి నీటి పారుదల ప్రాజెక్టుల విషయంలో అత్యవసర ప్రాతిపదిక పై చర్యలు తీసుకొనబడగలవని ఆయన చెప్పారు. చక్కెర అదనపు వుత్పత్తిని సాధించాలని, మానె గింజలు లేక వత్తి వంటి వాటి విషయంలో స్వయం సమృద్ధి సాధించగలగాలని ఆయన అన్నారు. శీఘ్రగతిని పూర్తి చేయవలసిన పథకాలను గురించి రాష్ట్రాలవారీగా పరిశీలనకు ప్రణాళికా సంఘంరాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతింపులు జరుపుతోందని విద్యుచ్ఛక్తి, నీటిపారుదల అనే రెండు ప్రధాన రంగాలలో రానున్న రెండేళ్లలో ఈ చర్యల

(మిగతా 2వ పేజీలో)

నాయకత్వం ధోరణిపై కృష్ణకాంత్ తీవ్రవిమర్శ

ఇందుచాచానగర్, అక్టోబరు 10: నేడు ఇక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రముఖ యంగ్ టర్క్ నాయకుడు శ్రీ కృష్ణకాంత్ పార్టీ అధిష్టాన వర్గంపై చేసిన తీవ్రమైన దాడితో ఆర్థిక విధాన తీర్మానంపై చర్చ ప్రారంభమైంది. పార్టీ నాయకత్వం వెక్కు తగ్గడమో లేక దానికి విస్పష్టమైన లక్ష్యం, స్థిర సంకల్పం కొరవడటమో జరుగుతున్నదని ఆయన ఆరోపించారు.

అవిభక్త కాంగ్రెసు పార్టీలు రీలిక అనంతరం ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పార్టీ విఫలమైనదనీ, ప్రజలకు ఇప్పుడు కనువిప్పు కలుగుతున్నదని ఆయన అన్నారు.

అయితే ఆ అనంతరం ప్రసంగించిన కొంతమంది సభ్యులు శ్రీ కృష్ణకాంత్‌ను విమర్శిస్తూ, ఆయనపై కాంగ్రెసు సిద్ధాంతాల ప్రభావం కంటే మార్క్సిస్టు సిద్ధాంతాల ప్రభావం అధికంగా ఉన్నదని అన్నారు.

నిన్న ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ విషయమై తీర్మానంపై జరిగిన చర్చ చప్పగా ఉన్నా నేటి చర్చ హుషారుగా, కట్టుదిట్టంగా ప్రారంభమైంది.

ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధర్ ప్రతిపాదించిన తీర్మానాన్ని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్‌ఓజా బలపరుస్తూ, ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన చిక్కులు పార్టీకి, ప్రభుత్వానికి అదుపులో లేనివని అన్నారు. అయితే దేశం ఈ ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనగలదన్న విశ్వాసాన్ని మాత్రం ఆయన వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు, పట్టణ ప్రాంతాలలోని కార్మికులకు న్యాయం చేకూర్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదనీ, ఈ విషయంలో ఎలాంటి సందేహాలు పెట్టుకోనవసరము లేదనీ శ్రీ ఓజా అన్నారు.

బీహారుకు చెందిన ప్రముఖ గాంధేయవాది శ్రీ బిభూతిమిశ్రా నాయకత్వంపై దాడి చేస్తూ "ఎంతమంది నాయకులు ఇప్పుడు ప్రతినిధులతో కలసి ఉంటున్నారు"ని ప్రశ్నించారు.

దురదృష్టవశాత్తు పార్టీ ఇప్పుడు ప్రతిష్ఠాయిలోనూ, ప్రభుత్వం జేబులో ఉన్నదని ఆయన అన్నారు. పార్టీ నిర్ణయాలను అమలు చేయడానికి తీసుకున్న చర్యలేమిటని పార్టీ అధ్యక్షుడు మంత్రి దేవరాజైనా సంజీవయ్య అడిగారా ? అని ఆయన ప్రశ్నించారు.

శ్రీమతి గౌరబిముఖర్జీ (పశ్చిమబెంగాల్) పార్టీ నాయకులను విమర్శించినందుకు శ్రీ కృష్ణకాంత్‌ను ఎయిమ్జబుట్టా. దేశంలో సాంఘిక ఆర్థిక పరివర్తనాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో కాంగ్రెసు కార్యకర్తలు అధిష్టానవర్గాన్ని విమర్శించరాదన్నారు. "మంత్రులను, పార్టీ కార్యక్రమాలను విమర్శించడానికి ఇది సమయంకాదు, వేదికకాదు అని కూడా ఆమె అన్నారు.

అఖిలభారత కాంగ్రెసు సంఘం భోజన విరామ సమయం వినియోగించుకొనకుండా ఆర్థిక విధాన తీర్మానంపై నేడు చర్చ కొనసాగించింది.

ఎ.ఐ.సి.సి.లో కొండాలక్ష్మన్ ఆక్షేపణ

ఇందూచాచానగర్, అక్టోబరు 10: "మంత్రులు బోలెడంత సమయం కైము వినియోగించుకొంటారు, మాకు చాల తక్కువ వ్యవధి మిగులుతున్నది," అని ఎ. ఐ. సి. సి. సభ్యుడు శ్రీ కొండాలక్ష్మన్‌బాపూజీ, నేడు ఎ. ఐ. సి. సి. సమావేశంలో, నిరసన వ్యక్తంచేశారు.

సమావేశం ఆరంభం అవగానే శ్రీ కొండాలక్ష్మన్ ఒక ఆక్షేపణ 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' లేవదీసి, సమావేశం చేపట్టబోతున్న ఆర్థిక విధాన తీర్మానంపై పలువురు మంత్రులు పాల్గొనబోతున్నారనీ, దానిపై చరులోపాల్గొన గోరుతున్న 50 లేక 60 మంది సభ్యులకు తలా మూడు నాలుగు నిమిషాలు మాత్రమే వ్యవధి ఇవ్వబడుతుందనీ అన్నారు.

అంతదూరం నుంచి సభ్యులు మంత్రులను వినేందుకు రాలేదు. "మంత్రులు ప్రసంగాలు ఎల్లాగూ పత్రికలలో వస్తాయి. చర్చ ప్రయోజనకరం, అర్థవంతం కావటానికై, సభ్యులు ప్రసంగాలను తగ్గించి, సభ్యులకు ఎక్కువ సమయం యివ్వాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు.

మంత్రులు ప్రాచుర్యం కోసమే కాకుండా నూతనంగా జరుగుతున్న ఆలోచనా ధోరణులను వివరించేందుకు కూడా ప్రసంగాలు చేస్తారనీ, ప్రభుత్వ అభిప్రాయాలను మంత్రుల అభిప్రాయాలను సమగ్రంగా తెలుసుకోవాలని సభ్యులు అభిలషిస్తున్నారని భావించుతున్నామనీ, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాల్ శర్మ పేర్కొన్నారు.

సభ్యులు కోరే అంత వరకూ—సభ్యులకు తగినంత అవకాశం ఇచ్చేందుకు అవసరం అయితే రాత్రిబాగా పొద్దుపోయేవరకు కూడా—కూర్చోవానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు.



రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఈ నెల 8వ తేదీన న్యూఢిల్లీలో ఇంగ్లండు లార్డ్ ఛాన్సలర్ లార్డ్ హైల్‌షామ్‌తో సంభాషిస్తున్నప్పటి చిత్రం. లార్డ్‌హైల్‌షామ్ భారత దేశంలో ఆరు రోజులపాటు పర్యటించేందుకై న్యూఢిల్లీ వచ్చారు.

కోర్కెలు తీరేవరకు సమ్మె : గ్రామాధికారుల నిర్ణయం

విజయవాడ, అక్టోబరు 10 : అక్టోబరు 5వ తేదీనుంచి సమ్మె సాగిస్తున్న రాష్ట్రంలోని సుమారు 24 వేల మంది గ్రామాధికారులు, ప్రభుత్వం తమ కోర్కెలు తీర్చేవరకు సమ్మెక ససాగించాలని నిర్ణయించుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామాధికారుల సంఘం కార్యనిర్వాహక వర్గం నేడిక్కడ సమావేశమై ఈ నిర్ణయం చేసింది.

సమావేశానంతరం సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వదనీకాలభద్రత, జిల్లాలోని ఉన్నతాధికారులు తమను యిబ్బందులు పెట్టడం మానివేయడం గ్రామాధికారులు ప్రధానంగా కోరుతున్నారని తెలియజేశారు.

ఒక సభ్యుకు సమాధానమిస్తూ గ్రామాధికారుల సర్వీసు నిబంధనల ప్రకారం అప్పీలు అధికారి అయిన నెల్లూరుజిల్లా కలెక్టరు, పెక్కుమంది గ్రామాధికారులను, తమ వాదన వినిపించుకునే అవకాశం కూడా యివ్వకుండా, ఉద్యోగాలనుంచి తొలగించారని శ్రీ సత్యనారాయణ తెలిపారు.

సమ్మె ప్రారంభమైన నాటి నుంచి ప్రవర్తిల్లుతున్న పరిస్థితిని నేటి సమావేశంలో సమీక్షించడం జరిగిందని, సమ్మెను శాంతియుతంగా కొనసాగించాలని నిర్ణయించబడిందని ఆయన చెప్పారు.

తూర్పుగోదావరి జిల్లాలోను, కృష్ణా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోను తప్ప మిగతా ప్రాంతాలలో కలెక్టర్లు గ్రామాధికారులు అప్పగించే రికార్డులను స్వీకరించడం లేదని, వాటిని తీసుకోవలసిందిగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదని చెబుతున్నారని ఆయన అన్నారు.

సమ్మెవల్ల తక్షణం కలిగే ఫలితాలలో కమతాల పరిమితి శాసనాన్ని అనుకున్న గడువులో అమలు పర్చలేక పోవడం ఒకటని శ్రీ సత్యనారాయణ చెప్పారు. కమతాల పరిమితిశాసనం త్వరగా అమలు జరుగడానికి గ్రామాధికారులు సహకరించి గట్టిగేందుకుగాను వారి సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

డి.ఎం.కె.నుంచి ఎం.జి. రామచంద్రన్ సస్పెన్షన్

మద్రాసు, అక్టోబరు 10 : పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడనే ఆరోపణపై పార్టీ కోశాధికారి శ్రీ ఎం. జి. రామచంద్రన్‌ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి, కోశాధికారి పదవి సహా అన్ని పదవుల నుంచి తక్షణం సస్పెండ్ చేసినట్లు డి. ఎం. కె. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఆర్. నెడుంజెలియన్ నేడు ప్రకటించారు.

శ్రీ రామచంద్రన్ ప్రముఖసినిమానటుడు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడని ఆరోపిస్తూ, ఆయనపై క్రమశిక్షణ చర్య తీసుకొనవలసిందని ఎనిమిదిమంది రాష్ట్ర మంత్రులు సహా 26 మంది సభ్యులు గల డి. ఎం. కె. కేంద్ర కార్యవర్గం, పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి అయిన శ్రీ ఎం. కరుణానిధికి, ప్రధాన కార్యదర్శి, విద్యామంత్రి అయిన శ్రీ వి. ఆర్. నెడుంజెలియన్‌కు ఒక వినతిపత్రం సమర్పించింది.

కేంద్ర కార్యవర్గంలో పార్టీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి, కోశాధికారి సహా 31మంది సభ్యులు ఉన్నారు.

26 మంది కార్యవర్గ సభ్యులు ఇష్టాగోష్ఠి సమావేశం జరిపి, ఈ వినతిపత్రాన్ని తయారు చేశారు.

ఈ వినతిపత్రాన్ని సేలం జిల్లా డి.ఎం.కె. కార్యదర్శి శ్రీ ఇ. ఆర్. కృష్ణన్ పత్రికలవారికి చదివి వినిపించారు.

సహచరులకు ఎం.జి.ఆర్. సూచన

నియంతృత్వం కబంధ హస్తాలలో వినాశనం కాకుండా పార్టీని కాపాడేందుకు శ్రీ రామచంద్రన్ డి. ఎం. కె. కార్యకర్తల సహకారాన్ని అర్థించారు.

పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి, కోశాధికారి పదవినుండి తమను సస్పెండ్ చేస్తూ డి. ఎం. కె. అధిష్ఠానవర్గం తీసుకున్న నిర్ణయంపై శ్రీ రామచంద్రన్ వ్యాఖ్యానిస్తూ, స్వర్గీయ అన్నాదురై స్థాపించి, పెద్ద చేసిన పార్టీ, ఒక వినతి పత్రంపై 26 మంది వ్యక్తులు సంతకాలు చేయడం వల్లను, కొద్ది మంది మంత్రుల వల్లను అంతమొందదని వ్యాఖ్యానించారు.

డి. ఎం. కె. లో లక్షలాది కార్యకర్తలు ఉన్నారనీ, వారిలో తాను ఒకడనీ, అన్నాదురై ఆశయాల పరిరక్షణకు తాము ఇక పోరాటకూడా కృషి చేయగలమనీ శ్రీ రామచంద్రన్ తెలిపారు.

అధిష్ఠానవర్గం నిర్ణయం మూలంగా ఆందోళన చెందవలదని పార్టీ కార్యకర్తలకు, అభిమాన సంఘాలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

తమ బంధువుల ఆస్తులు, ఆప్తులు వెల్లడించవలసిందిగా, పార్టీ శాసనసభ్యులకు, కార్యదర్శులకు, పార్టీలో ముఖ్యమైన పదవులలో ఉన్న ఇతరులకు ఆదేశం జారీచేయించేందుకు ఈ మూరు డి. ఎం. కె. సర్వప్రతినిధిసభలో తాము చేసే ప్రయత్నం విఫలమైతే, ప్రజల ముందుకు వెళ్లి, వారి మద్దతు కోరగలమని శాసనసభ్యుడు, డి. ఎం. కె. కోశాధికారి అయిన శ్రీ ఎం. జి. రామచంద్రన్ నిన్న రాత్రి ఇక్కడ ఒకసభలో అన్నారు.

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే!

ఇందుచాచానగర్, అక్టోబర్ 10: నాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలంలో జాతీయ ఆర్థిక వ్యవస్థ సాధించిన అభివృద్ధి దాదాపు శూన్యమని ఇద్దరు మాజీ మంత్రులు నేడిక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో చెప్పారు.

నాలుగవ పంచవర్ష ప్రణాళిక ఆరు శాతం వార్షిక అభివృద్ధి రేటుతో రాగా, ఇందులో రెండు వర్ష శాతాన్ని జనాభా పెరుగుదల రెండువర్ష శాతాన్ని ధరల పెరుగుదల, మిగతా ఒక శాతాన్ని అమలులో వైఫల్యాలు తినివేశాయని కేంద్ర మాజీ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్, అస్సాం మాజీ మంత్రి శ్రీ కె. పి. త్రిపాఠీ చెప్పారు.

"నాలుగవ ప్రణాళిక ముగిసేసరికి మనం ఇదివరలో ఎక్కడ ఉన్నామో అక్కడే ఉంటాము" అని వారు అన్నారు.

ధరలను అదుపు చేయలేకపోతే :

18 నెలలలో కేంద్ర ప్రభుత్వ పతనం

గ్వాలియర్, అక్టోబరు 10 : రోజురోజూ పెరిగిపోతున్న ధరలను అదుపు చేయలేకపోతే ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం 18 నెలలకన్నా ఎక్కువ కాలం ఉండబోదని సంస్థాకాంగ్రెసు నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ పెచ్చరించారు



'రాత్రంతా సినిమాలకు దలా దూరుగా తిరిగేబదులు ఏ అక్రమ రవాణాచేసే లారీనన్నా పట్టుకోరాదటండీ, ముఖ్యమంత్రి వెయ్యి రూపాయలు యిస్తానన్నారట!'



సిమ్లా ఒప్పందం ఉద్దేశ్యంపై సమితిలో పాక్ వక్రభాష్యం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 10 : సేనల ఉపసంహరణ జరగడానికి ముందు కాశ్మీర్‌లో అదీనరేఖ గుర్తింపు జరగాలని సిమ్లా ఒప్పందం ఉద్దేశాన్ని బట్టి అనుకోవడానికి అస్కారం లేదని పాకిస్తాన్ నిన్న ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ సమావేశంలో తెలియజేసింది.

పాకిస్తానీ ప్రతినిధి వరానికి నాయకత్వం వహించిన పాకిస్తాన్ అల్పసంఖ్యాక వర్గాల యాత్రాతిక శాఖల మంత్రి రాజా త్రిదివ్‌రాయ్ తమ ప్రభుత్వం తరఫున నిరాధార సంబంధమైన ప్రసంగం చేశారు.

కాశ్మీర్ వివాదానికి తుది పరిష్కారం జరిగే లోపల, ఉభయ పక్షాల సైన్యాలకు భంగం లేకుండా, 1971 డిసెంబరు 17న జరిగిన పోరు విరమణ కారణంగా ఏర్పడిన అదీన రేఖను మార్పులు చేసాలని సూచించవలసి ఉన్నదని. కాశ్మీర్ భవిష్యత్తును స్థానికులే ద్వారా నిర్ణయించాలని గడచిన 24 సంవత్సరాలుగా పాకిస్తాన్ చెబుతున్నదనీ ఆయన వివరించారు.

నిన్నటి సమావేశంలో ప్రసంగించిన బర్మా, ఫిలిప్పీన్స్ ప్రతినిధులు సిమ్లా ఒప్పందం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

పాకిస్తాన్ కొత్త ప్రభుత్వం ఉపఖండంలో యుటీవల జరిగిన సంఘర్షణ వెనుకనున్న, దాని పట్ల ఉత్పన్నమైన సంక్లిష్టమైన చారిత్రక, రాజకీయ సమస్యలను రాజకీయ వాస్తవిక దృష్టితో పరిశీలించిందని ఆయన అన్నారు. సంఘర్షణ మార్గాన్ని సామరస్య మార్గంగా మార్చాలన్న కృత నిశ్చయాన్ని పాకిస్తాన్ అధ్యక్షుడు ప్రదర్శించారని ఆయన పేర్కొన్నారు.

యుద్ధ కైదీల విడుదల గురించి ప్రస్తావిస్తూ, వారి విడుదలస్వదేశానికి తరలింపు జరగాలంటే బంగ్లాదేశ్ అంగీకారం కావాలనడం ఇదీనా ఒప్పందాలకు అనుగుణమైన వాదనా కాదని శ్రీ రాయ్ చెప్పారు. కాగా, బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించేవరకు ఈ సమస్యను చర్చకు కూడా డాకా అధికారులు నిరాకరిస్తున్నారని, ఈ విధంగా పాకిస్తాన్ నుంచి రాజకీయ ప్రయోజనాలు పొందడం కోసం యుద్ధ కైదీలను పావులుగా వాడుకొనడం జరుగుతున్నదని ఆయన ఆరోపించారు. ఈ విధంగా బంగ్లాదేశ్ 1971 డిసెంబరు21న భద్రతా మండలి చేసిన తీర్మానం క్రింద అంతర్జాతీయంగా తనకుగల బాధ్యతలను ఇప్పటికీ ఉల్లంఘిస్తూనే ఉన్నదని ఆయన వివరించారు.

సమితిలో బంగా దేశ్ చేరడం పట్ల "న్యాయమైన రీత్యాంత బద్ధమైన" పైఖరి అవలంభించినందుకు చైనాను ప్రశంసిస్తూ, సమితిలో బంగ్లాదేశ్ చేరేందుకు వీలుకల్పించడంకన్నా చైనా వీటోను ఉపయోగించే విధంగా ఒత్తిడి చేయడానికే కొన్ని దేశాలు ప్రయత్నిస్తున్నట్లు కనిపించిందని, అయినప్పటికీ ఎండలో అసాధారణమైన పరిణామాలు చేయలేకపోయిందని ఆయన పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌లో రాజకీయ సంబంధాలు ఉన్నప్పటికీ, ఉపఖండంలో న్యాయమైన స్థిరమైన శాంతి ఏర్పడాలన్న లక్ష్యానికి ప్రస్తుత చర్చల్లో అగ్రస్థానం యివ్వవలసిందని ఆయన సభ్యదేశాలన్నింటికీ విజ్ఞప్తి చేశారు.

గడచిన 25 సంవత్సరాలుగా ఐక్యరాజ్య సమితిని పాకిస్తాన్ విశ్వసించిందని, కాని తమ దేశంపై సాయుధ దురాక్రమణ జరిగినప్పుడు సమితి నిస్సహాయంగా ఉండి పోయిందని, చెబుతూ, అలాగప్పటికీ ఒక తోటి సభ్య దేశంపై బలప్రయోగం జరిగినందువల్ల సంభవించిన పరిణామాలు తొలగిపోవడానికి సమితి సభ్యులు కనీసం నిర్మాణాత్మకంగా కొద్దిపాటి గమనించవలసి యున్నదని పాకిస్తాన్ అభిప్రాయపడినదని ఆయన వివరించారు.

డెల్టా జిల్లాలలో మురుగు పారుదల పథకాల అమలు తీరు

ఇప్పటికి రు 12 కోట్ల వ్యయం : మరో రు 10 కోట్ల ఖర్చుపెట్టేందుకు కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 10: డెల్టా జిల్లాలలో మురుగు పారుదల పథకాలకు ఇంతవరకు 12 కోట్ల రూపాయలు ఖర్చు చేయడమైనదని, 1973 లోపల ఖర్చు చేయడానికి ఏర్పాటైన మరో 10 కోట్ల రూపాయలను కూడా ఖర్చు పెట్టడానికి కృషి జరుగుతున్నదని మురుగు పారుదల పథకాల మంత్రి శ్రీ పెంచికల బసిరెడ్డి ఇవ్వాళ చెప్పారు. ఎల్లుండి నుంచి ఆయన డెల్టా జిల్లాలలో మూడు రోజుల పాటు పర్యటించి మురుగు నీటి పథకాల అమలును తనిఖీ చేస్తారు.

1968 డిసెంబర్‌లో ఈ మురుగు పారుదల స్కెమ్ చట్టం అమలు అయినా అనేక కారణాల వల్ల 11 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నా 80 లక్షల రూపాయలు మాత్రమే ఏడాది క్రితం వరకు వసూలైనవి. 72 జనవరి నాటికి దాదాపు రు. 5 కోట్లు, జూన్‌వరకు రు. 9 కోట్లు వసూలు చేయడానికి యత్నాలు జరిగాయి. ఈ ఏడాదిలో ఖర్చు చేయడానికి కేటాయించిన రు. 9 కోట్లలో 2 కోట్ల రూపాయలు ఖర్చు అయినాయి. నవంబర్‌నుంచి మళ్లీ పనులు ప్రారంభించి లక్ష్యాన్ని దరి చేరడానికి కృషి జరుగుతుందని మంత్రి చెప్పారు.

—o:o—

ధర్మవరంలో కర్ఫ్యూ

బెంగుళూర్, అక్టోబరు 10 : ఇప్పుడు ఇటీవలే చెలరేగిన భాషా వివాద సంబంధమైన దవర్జన్య సంఘటనలను పురస్కరించుకొని గోయల్పూర్ జిల్లా కేంద్ర పట్టణమైన ధర్మవరంలో గతరాత్రి నుంచి కర్ఫ్యూ విధించబడిందని నేడిక్కడకు సమాచారం అందింది.

భద్రాద్రి జీర్ణోద్ధరణకు మరో రు 34 లక్షలు వ్యయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 10: ఇదివరకు ఖర్చు పెట్టిన దాదాపు రు. 20 లక్షలు కాక మరో రు. 34 లక్షలు వ్యయంతో భద్రాచల క్షేత్ర జీర్ణోద్ధరణ కార్యక్రమం అమలు జరుగుతుందని దేవాదాయ శాఖమంత్రి శ్రీ మూర్తి రాజు ఇవాళ భద్రాచలం నుంచి తిరిగి వచ్చాక ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

భద్రాచలంలో అంబుసత్రంలో లోక కల్యాణార్థం జరుగుతున్న సహస్ర చండీ యాగాన్ని దేవాదాయమంత్రి నిన్న వెళ్ళి దూరారు. భద్రాచలం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీ అల్లూరి మూర్తిరాజుతో మంత్రి శ్రీ మూర్తిరాజు నిర్మాణ కార్యక్రమాలను పరిశీలించారు. వైకుంఠ ఏకాదశి లోపల చిత్రకూట మండపం పునాదులనని, శ్రీరామనవమి నాటికి కల్యాణ మండపంలో స్టేడియం నిర్మాణానికి సంబంధించిన మట్టి పని పూర్తి అవుతుందని కల్యాణమంటపానికి 80 లక్షల రూపాయలు అంచనా వేయబడిందని మంత్రి చెప్పారు. గుడినుంచి గోదావరి నదిదాకా తిన్నగా మెట్లు కడతారు. దేవాలయ కార్యనిర్వాహకోద్యోగి శ్రీ నాగిరెడ్డి భద్రాచలంలో దేవుడి ఆదాయం ప్రతి ఏడు పెరుగుతోందని మంత్రితో విన్నవించారు.

హోమియోపతి వైద్యము

హోమియోపతి పోస్టు ద్వారా చదివి M.D.H. డిప్లమా పొందండి. ప్రాస్పెక్టస్ నకు వ్రాయండి. ఉచితంగా పంపెదము:— Hind Homoeopathic College, (T.M Regd.) Sonepat(Haryana)

శుభవార్త — ఉచితం

జాత్యాహ్వాన నూలు కిది ... శాశ్వత మంచి నాటిక కావాలనుకున్నవారికి.. రేడియో...స్టేజీ ... మీ ప్రదర్శన కనువుగా నున్న ... ఉచిత నాటిక ప్రతి కోసం వ్రాయండి: పి. బి. నెం. 1588, సికింద్రాబాద్—500003.

స్టేట్ మెంటు

ఇటీవల ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ వారిచే ఆమోదింపబడి, రాష్ట్ర పతియొక్క ఆమోద ముద్ర కొఱకై నిరీక్షిస్తున్న భూసంస్కరణ బిల్లు అన్ని వర్గములకు చెందిన ప్రజల నుండి అపారమైన ఆదరణ యిప్పటికే పొందియున్నదని తెలుపుటకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ భూసంస్కరణలను అమలు పరుచుటలో తమయొక్క సంపూర్ణ సహకారము, యివ్వగలమని హామీ యిస్తూ, అన్ని జిల్లాలలోని స్థానిక సంఘ సేవకులు విద్యావంతులైన యువకుల నుండి చాలా ఉత్తరాలను ప్రతిదినము నేను అందుకొంటున్నాను. ఈ అద్భుతమైన ఆదరణకు నేను గర్విస్తున్నాను. వీరియొక్క సహకారమును మరియు సేవలను నేను యీ సంస్కరణలను అమలు జరుపు కాలమునందు తప్పకుండా వినియోగించుకొనగలనని యీ మిత్రుల కందరికి తెలుపగోరుచున్నాను. ముఖ్యంగా, విద్యావంతుల్లి అనక్తి గల స్త్రీ, పురుష యువకులు ప్రెస్టిజ్యా నలు యొక్క అధ్యక్షులుగా లేక సభ్యులుగా పనిచేయుటకు విరివిగా అవసరమై యుండగలరు. మరియు వీరి సేవలు, గ్రామ స్థాయి నందు, భూముల యాజమాన్య వివరములు కనిపించేయుటకు కావలసియున్న పరివారము నందుకూడా అవసరమై యుండగలరు. నాకు వ్రాసిన వారు తమ పూర్తి వివరములు తెలుపనందున వీరిని మరియు యితర యువక, స్త్రీ, పురుషులను, నాకు యీ క్రింద తెలుపబడిన ప్రకారము తమ వివరములను పంపగోరుచున్నాను.

1. పేరు.
2. తండ్రి/భర్త పేరు.
3. పూర్తి చిరునామా.
4. విద్యార్హతలు.
5. వయస్సు.
6. భూమి కలిగియున్న యెడల, దాని పరిమితి మరియు అది వుండు ప్రదేశము.
7. దరఖాస్తుదారు జిల్లాలో, తాలూకాలో, ప్రెస్టిజ్యుసల్ అధ్యక్షుడు/సభ్యుడుగా సేవ చేయుటకు తయారుగా వున్నారు....
8. భూమి గరిష్ఠ పరిమితులను నిర్ణయించు చట్టము అమలు చేయుటకు అనధికార సేవకుడుగా తాను యేజిల్లా/తాలూకా ఫిర్కా (రెవిన్యూ సర్కిల్) నందు పని చేయుటకు తయారుగా వున్నారు...
9. ఇంకా యేవైన యితర వివరములు అనగా తమ ప్రజా జీవితము, హోదా, సోషిలిస్టిక్ పాలసీల విషయమై గల స్వంత అభిప్రాయములు యింకా తెలుపదలచిన ముఖ్యమైన విషయములు.

పై వివరములను తెలుపుచూ అభ్యర్థి యొక్క సంతకముతో వానిని ముఖ్యమంత్రి, హైదరాబాద్ అని పంపగోరడమైనది. యీ వివరములు తెలుపు నవరుమీద "భూ సంస్కరణలు" అని కూడా వ్రాయగోరడమైనది.

పి. వి. నరసింహారావు,
ముఖ్య మంత్రి.
ఆంధ్రప్రదేశ్—హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఒపెరింగ్ వేలము నోటీసు
R.c B. 550 71

నెల్లూరు జిల్లా కోడవలూరునందు గల శ్రీరామా రైస్ మిల్లుకున్నూ, మరియు సదరు కోడవలూరునందు గల శ్రీరామకృష్ణ రైస్ ఫ్యాక్టరీకిన్ని అనుబంధముగాగల గిడ్డంగు అందున్నూ, బిట్రగుంట యందలి రైల్వే సిమెంటు గిడ్డంగులందున్నూ నిల్వచేసి యుంచబడిన సుమారు 256 టన్నుల ఉప్పును బియ్యమును, నెల్లూరు డిస్ట్రిక్టు రెవిన్యూ ఆఫీసరు వారి కోర్టు తరపున నెల్లూరు కలెక్టరు యొక్క ఏ.వీ. చే కలెక్టరువారి ఆఫీసునందు తేదీ 20—10—1972 నాడు ఉదయం 11 గంటల నుండి బహిరంగ వేలములో విక్రయింపబడును. ఇందులో పాల్గొనదలచిన పాటదారులు, యెత్తైన్ను పొమ్మును, నెల్లూరు డిస్ట్రిక్టు రెవిన్యూ ఆఫీసరు వారికి చెల్లించబడునట్లుగా బ్యాంకు డ్రాఫ్టుల మూలముగా డిపాజిట్టు చేయవలెను. ఈ పొమ్మును వేలం ప్రారంభింపబడుటకు ముందుగా టన్ను ఒకటికి రు. 100 వంతున లెక్కకట్టి, చెల్లించవలెను. అమ్మకము వాగముల క్రమమున జరుపబడును. విజయము పొందిన పాటదారు, తిరుగు జమ కట్టియున్న యెత్తైన్ను పొమ్ము కాకుండా అదనముగా పాట మొత్తమునకు 25% ను అదనముగా చెల్లించవలెను. మిగిలిన మొత్తమును వేలము నిబంధనల మరియు షరతుల ప్రకారము నిర్ణయింపబడిన గడువులోగా చెల్లించవలెను. ఈ వేలము కాపీల పొందగోరువారు వానిని సివిల్ సప్లయిస్ తహశీల్దారు, కలెక్టరేట్ ఆఫ్ నెల్లూరు వారి నుండి కాపీ ఒకటికి రు. 5 వంతున లాభముగా లేక ఎం.ఒ.గా చెల్లించి, పొందవచ్చును. పాటలో పాల్గొనదలచినవారు యీ పాట తాలూకు బియ్యమును తేదీ 18—10—72 నాడు కోడవలూరునందున్నూ, తేదీ 19—10—72 నాడు బిట్రగుంట యందునున్నూ నెల్లూరు సివిల్ సప్లయిస్ తహశీల్దారు మరియు నెల్లూరు విజిలెన్సు సెర్ పోలీసు ఇన్‌స్పెక్టరు వారి సమక్షమున ఉ. 10 గంటలు మరియు సా. 4 గంటల మధ్య తనిఖీ చేసికొనుటకు అనుమతింపబడెదరు. విజయవంతముగా పాట పాడినవారు యీ బియ్యమును తమ యిచ్ఛవేరక రోడ్డు లేక రైలు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వెలుపలకు సంపుటకు అనుమతింపబడెదరు. తేదీ 20—10—72 నాడు వేలములో విక్రయింపబడగల స్టాకు యొక్క వివరములు యీ క్రింద తెలుపబడమైనది.

వరస నెం.	వాగనుల సంఖ్య	బియ్యం బస్తాల సంఖ్య	టన్నులలో తూకం	బియ్యం రకములు	స్టోరు చేయబడియున్న గిడ్డంగులు
1. NR	84930	600	44.400	ఉప్పుడుబియ్యం	బిట్రగుంట రైల్వే గిడ్డంగులు
2. SE	59733	600	44.400	—డిటో—	
3. WR	70175	755	55 870	—డిటో—	
4. NR	80389	750	55.500	—డిటో—	కోడవలూరు ప్రైవేట్ గిడ్డంగులు
5. NR	82992	750	55.500	—డిటో—	
మొత్తం		3455	255.670		

నెల్లూరు (వి.వి.)
తేది 1—10—72

(సం) కే. వెంకటేశ్వర్లు,
వర్సనల్ అసిస్టెంటు టు ది కలెక్టర్, నెల్లూరు.

(Acc unt test Andhra Pradesh) Special Departmental tests, Summaries & Previous years, Questions / Answers Available: Acc unt Test Institute, Post Box 760, Madras-8.

టెక్నికల్ ఎడ్యుకేషన్

ఆంధ్ర గవర్నమెంట్ వారిచే నడుపబడుచున్న (1 అగ్రికల్చర్ 2 డయింగ్ 3) టైప్ (4 కటింగ్ అండ్ టైలరింగ్ ఎంబాయిడరీ లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు: తెలుగులో రెక్టన్. 1, 2, కోర్సులకు 4 నెలలు రెక్టన్. 3, 4 కోర్సులకు 8 నెలలు శిక్షణ. అర్హత 8వతరగతిపాస్. ఎస్.ఎస్.ఎల్.సి. పి.యు.సి. ఎస్ ఎస్.సి, మెట్రిక్‌పాస్‌లేక ఫెయిల్ అయిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హాస్టలు కలదు. వసతులతో నిమిత్తములేదు. ఈ కోర్సులు పాసైన వారు నెలకు రూ 150 నుండి 250 రూ. వరకు జీతముపై గవర్నమెంట్ ఉద్యోగములు గ్యారంటీగా పొందవచ్చును. వివరములకు, అప్లికేషన్‌లకు రూ. 1—50 ఎం.ఒ. చేసి పొందవచ్చును.

ప్రిన్సిపాల్:
శ్రీ రమణ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్,
రాజోలు, తూర్పుగోదావరిజిల్లా (ఆంధ్ర)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నోటిఫికేషన్

విశాఖపట్నమునందలి కింగ్ జార్జి హాస్పిటల్ నందు 'సర్టిఫైడ్ రేడియో లాజికల్ అసిస్టెంటు కోర్సు" (సి.ఆర్.ఏ.) యందు ట్రెయినింగు పొందుటకై శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పడమటి గోదావరి, మరియు కృష్ణా జిల్లాలకు చెందిన అభ్యర్థుల నుండి తేదీ 20—10—1972 సా. 5 గంటలవరకు నిర్ణీత ఫారములలో దరఖాస్తులు అందుకొనబడును. ఈ ట్రెయినింగు తేదీ 1—11—1972 నుండి ప్రారంభమై 12 నెలల కాలపరిమితి కలదై వుండగలదు.

ఈ కోర్సునకు ఇంటర్మీడియట్, ప్రీయూనివర్శిటీ లేక అందుకు సమానమైన కోర్సులందు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మరియు బయాలజీ, లేక లెఖలు, అప్పర్ సబ్జక్టులుగా గలిగి ఉత్తీర్ణులైన అభ్యర్థులు, దరఖాస్తు చేయుటకు అర్హులు. అభ్యర్థి యొక్క వయస్సు తేదీ 1—11—72 నాటికి 18యేండ్లకు తక్కువగా లేక 25 యేండ్లకు పైగా వుండరాదు.

ఈ కోర్సునకు సంబంధించిన ప్రాస్పెక్టస్ మరియు నిర్ణీత దరఖాస్తు ఫారములను, పాండిగోరువారు ది సూపరింటెండెంట్, కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్నం వారి నుండి పొందవచ్చును. ఇందుకై ఒక వ్రాత మూలకమైన అభ్యర్థన పంపుమా, సదరు అభ్యర్థనతో కూడా (1) స్వంత అడ్రసు, మరియు స్థానులు (0.35+5 పైగల 23 x 10 సెం.మీ. పరిమాణం గల కవరుమ్మా (2 (XXII) మెడికల్ జే,—మినహాయిస్ సీట్యు—కాస్ట్ ఆఫ్ అప్లికేషన్ ఫారం ఫార్ సి.ఆర్.ఏ. కోర్సు యన్. కే. జి హాస్పిటల్ " అనే భాతాకు ప్రభుత్వ ఖజానాలో దేనియందైన రు. 1 — చెల్లించి పొందిన చలానా రశీదునూ జతపరి పంపవలెను.

సక్రమముగా లేకుండా దరఖాస్తు పాకములకై పంపబడ అభ్యర్థనలు అంగీకరింపబడవు. నిర్ణీత గడువు చేదీ తరువాత వాటిలగు దరఖాస్తులు కూడా గమనింపబడవు. అభ్యర్థనలు మరియు దరఖాస్తు లన్నియు సూపరింటెండెంట్, కింగ్ జార్జి హాస్పిటల్ వారి అధికారపూర్వకాక. పంపవలెను. స్వంత పేరునకు పంపరాదు. ట్రెయినింగునకుగల సీట్ల సంఖ్య పదమూడు మాత్రమే.

సూపరింటెండెంటు.
కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్నం.

రేడియో మెకానిక్

Govt'egd. Job-Guarantee రేడియో మెకానిక్, టెలిఫోన్, టెలిగ్రాఫ్, వైర్‌లెస్ టెలిగ్రాఫ్ కోర్సులకు ఉచిత వివరములకు B.T. & T.T. College, Guntur—4.

కావలెను

సేల్స్‌మన్, సేల్స్‌గర్ల్స్, డిపో మానేజర్లు, బాన్వాసర్లు కావలెను. మంచి జీతము, ఇన్సెంటివ్ ధరఖాస్తులు ఏబిది పైసల పోస్టల్ స్టాంపులో పంపండి.

పి. వి. ఆర్. ఇండస్ట్రీస్,
ఉల్లిపాలెం పోస్టు,
లేపల్లె తాలూకా,
(గుంటూరు జిల్లా)

పూలపల్లి గ్రామ పంచాయతి
R O C No 669/72 A2
dt. 6—10—72.
టెండరు నోటీసు

కృష్ణా జిల్లా తిరువూరు గ్రామపంచాయతీకి 2 అడుగుల ఫిలిప్పు కంపెనీ ట్యూబులైట్లు 300లు సప్లయి చేయుటకు ఈ క్రింద సంతకము చేసిన వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని ది 19—10—72వ తేదీ గురువారము సాయంత్రము గం. 4—00 లకు సీల్డు టెండర్లు స్వీకరింపబడును. సదరు టెండర్లు అదేరోజు గం. 4—30 లకు పోజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు డిపాజిట్టు రు. 150లు చెల్లించవలయును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం.) B. M. చిదంబరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
తిరువూరు, 6—10—72.

ది పాలకొల్లు కోఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ యిండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్ నెం F 21 రు, పూలపల్లి, (వయ) పాలకొల్లు, పశ్చిమ జిల్లా.

టెండరు నోటీసు

పై సొసైటికి 100 మెట్రిక్ టన్నుల మారుజాతి అడవి వంట చెరకు అనగా ఏరి మాసు, వేగిస, లాండన, మరియు చింత బాగా ఎండినది బాయిలర్లలో ఉపయోగించుటకు కావలసియున్నది. వంట చెరకు 2'—5" నుండి 2'—8" అడుగుల పొడవు, 8" నుండి 12" వ్యాసము కలిగి ఉండవలెను. ఆసక్తి గలవారు రు. 250 —లు డిపాజిట్టు చెల్లించి ది: 18—10—1972 వ తేదీన మధ్యాహ్నము 2 గంటలు లోగా టెండర్లు దాఖలు చేయ వచ్చును. పూర్తి వివరములు సొసైటీ కార్యాలయము నుండి పని వేళలలో పొందవచ్చును.

(సం.) H. లక్ష్మీపతి
మేనేజింగ్ డైరెక్టరు.
పూలపల్లి. 3—10—72.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నమీకృత పాల పథకము
టెండరు నోటీసు

అనంతపురంలోని పాల శీతల కేంద్రము నకు తాడిపత్రి, అనంతపురం, మార్గములో వున్న పాల సేకరణ కేంద్రముల నుండి పాలు రవాణా చేయుటకుగాను ప్రయివేటు లారీలు, ఈ ట్రక్కుల స్వంతదారులనుండి సీలువేసిన టెండరులు సదరు కేంద్రము మేనేజరు గారికే కోరబడుచున్నవి.

టెండరు ఫారములు యితర షరతులు మొదలగు వివరములకు అనంతపురం పాల కేంద్రము మేనేజరు గారినుండి రూ. 5—15 (అయిదు రూపాయల పదిహేను పైసలు) నగదుగా గాని, లేక మనియార్డరు ద్వారా గాని చెల్లించి ఆఫీసు పనిచేయువేళలందు పొందవచ్చును. ఈ పైకము వాపస యివ్వబడదు. టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు. టెండరుతోపాటు పాల్సెన్‌సీ మరియు బ్లూస్‌కుటాక్షు సర్టిఫికేట్లు జతపరచవలెను. టెండరుతోపాటు రూ. 1000 — వెయ్యి రూపాయలు— అర్నెస్టుమని డిపాజిట్టు నగదుగా కట్టవలెను. ఈ పొమ్ము టెండరు ఖాయమైన తర్వాత వాపసు యివ్వబడును. నెగిన టెండరుదారు రూ. 2000 —రెండు వేల రూపాయలు లేదా తనకు వచ్చిడి మొత్తము పొమ్ములో 5% డబ్బు (ఎక్కువైనది) సెక్యూరిటీ డిపాజిట్టు కట్టవలెను. నూచించబడిన లారీలు లేక ట్రక్కులు తగిన 'మేక్' మరియు 'మోడల్' కలిగి మంచి కండిషనులో వుండవలెను. రూటు పొడవు దాదాపు 150 కి. మీ. ఈ దూరము అవసరాన్నిబట్టి తగ్గించవచ్చును లేదా ఎక్కువ చేయవచ్చును. ఈ కాంట్రాక్టు వాలవరిమిని ఒక సంవత్సరము.. టెండరు ఫారములు అమ్ముటకు ఆఖరు తేదీ 19—10—1972.

సీలువేసిన టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ 20—10—72 సాయంత్రము 3 గంటలవరకు.

టెండర్లు తెరచు సమయము :
20—10—72 సాయంత్రము 4 గంటలకు

పై తేదీ గడ్డిమెంటు సెలవు దినమైనచో మరుసటి పనిదినము రోజు టెండర్లు తెరవబడును. ఆలస్యాన లేటు కలిగిన టెండరులు పరిగణింపబడవు. ఏ టెండరునుగాని, లేక అన్ని టెండరులను గాని, కారణములు తెలుపకనే క్యాన్సిల్ చేయుటకు, లేదా తిరస్కరించుటకు, మేనేజరు గారికి సర్వ హక్కులు కలవు.

ఎ. కృష్ణమూర్తి,
మేనేజరు.
పాల శీతల కేంద్రము. అనంతపురం.

హిందీ ప్రచారసభలచే ఈ ఏటినుంచి ప్రాంతీయభాషలుకూడా బోధన: గంగాశరన్ సిన్హా వెల్లడి

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, అక్టోబరు 10 : హిందీ ప్రచార సభ ఈ ఏడాది నుంచి హిందీతోపాటు ప్రాంతీయ భాషలను కూడా బోధిస్తుందనీ, ఇతర ప్రాంతీయ భాషలలోని పదాలను హిందీలో పరిణమం చేయడానికి కృషి జరుగుతున్నదనీ హిందీ భాషేతర రాష్ట్రాల హిందీ పండితుల సమావేశపు అధ్యక్షత వహిస్తూ అఖిలభారతీయ హిందీ సమస్త సంఘ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యుడు శ్రీ గంగా శరన్‌సిన్హా చెప్పారు.

ఇతర ప్రాంతీయ భాషలతో పాటు మాత్రమే హిందీ అభివృద్ధి చెందుతుందనీ, అందుచేత ప్రాంతీయ భాషల అభివృద్ధికి హిందీ అడ్డంకి కాదనీ ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరు, తమిళనాడు, రాష్ట్రాల నుంచి ప్రతినిధులు ఈ సభకు హాజరయ్యారు.

ప్రతి రాష్ట్రానికా అక్కడి ప్రాంతీయ భాషలో జరగాలని శ్రీ సిన్హా అన్నారు. హిందీ ప్రచారసభ ఉద్దేశం యిదేఅనీ, ఆ తర్వాతనే వారు హిందీబోధిస్తారనీ అన్నారు.

మనకు స్వాతంత్ర్యం వచ్చి 25 ఏళ్లు అయినప్పటికీ, ఏ ఒక్క భాషనూ "ఇది మన సొంతభాష" అని చెప్పేస్థితిలో లేమన్నారు. విదేశాలకు వెళ్లేవారు, అంతర్జాతీయ సమావేశాలకు వెళ్లే ప్రతినిధులు అందరికీ సంబంధించిన ఉమ్మడి భాష లేనందున, పరస్పర సంప్రదింపులలో సైతం తప్పనిసరిగా ఇంగ్లీషులో మాట్లాడుకోవలసి వస్తున్నదన్నారు. అందుచేత అభ్యుదయ విధానాన్ని అవలంబించి, హిందీని అధ్యయనం చేయువలసినదిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రలో ఆరు హిందీ హైస్కూళ్లు స్థాపన

అఖిల భారతీయ హిందీ సమస్త సంఘంకార్యదర్శి శ్రీ వేమూరి అంజనేయశర్మ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆరు హిందీ హైస్కూళ్లను నెలకొల్పడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందనీ, వీటిలో ఒకటి కర్నూలులో నెలకొల్పబడగలదనీ చెప్పారు. ఇవి వోరియంటల్ పాఠశాల పద్ధతిలో నడవగలవని కూడా చెప్పారు.

అఖిల భారతహిందీ సమస్త సంఘం అనుబంధంగా దేశంలో 16 స్వచ్ఛంద హిందీ సంస్థలు ఉన్నాయన్నారు. ఈ 16 సంస్థలనుంచి ఇద్దరేసి సంఘ, కేంద్ర విద్య, రక్షణాంగ శాఖల నుంచి ఇద్దరు ప్రతినిధులు సంఘ కార్యనిర్వాహకవర్గంలో ఉంటారన్నారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు 'వేయిపడగలు' గ్రంథాన్ని హిందీలోనికి కష్టపడి అనువదించినందుకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అభినందించారు.

ఆంధ్రప్రదేశ్‌లో హిందీ వ్యతిరేక ఉద్యమం లేదన్నారు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర శాఖ కార్యదర్శి శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ, దేశంలో ఏక భాషపట్ల జాతీయ సమైక్యత ఏర్పడగలదన్నారు.

శ్రీ భీమిశెట్టి వెంకట్రామయ్య, శ్రీ కె. వి. శివరామ్ స్వాగతం చెప్పారు. శ్రీ రాధాకృష్ణమూర్తి కృతజ్ఞత తెలిపారు.

హిందీ మాతృభాష కాని రచయితలు వ్రాసిన హిందీ గ్రంథాల ప్రదర్శనకు శ్రీ భగవంతరావు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ హీరాలాల్ వందన సమర్పణ చేశారు.

వైజ్ఞానిక, సాంకేతిక ప్రావీణ్యం అభివృద్ధి

ఎ. ఐ. సి. సి. ఆర్థిక విధాన తీర్మానంలో కొత్త అంశం: ధర్ వివరణ

ఇందుచాచానగర్, అక్టోబరు 10 : ఆహారోత్పత్తి, విద్యుచ్ఛక్తి, రక్షణ పరికరాల ఉత్పత్తి రంగాలకు సంబంధించిన వనరుల ప్రాథమిక అంతటినీ దేశంలో జనింపచేసుకొనగలిగే విధంగా, దేశంలోని వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్రాలలో శక్తిసామర్థ్యాలు, ప్రావీణ్యం పెంపొందించుకోవాలని కాంగ్రెసు పార్టీ కోరుతున్నది.

ఆర్థిక విధానానికీ, శాస్త్రీయ, సాంకేతిక విధానాలకు సన్నిహిత సంబంధం వుండేట్లు రెండువిధానాలను సంఘటిత పరచాలని పార్టీ చేసిన గట్టి సూచనను, నేడు ఎ.ఐ.సి.సి. ముందు సమర్పించబడిన ఆర్థిక విధాన తీర్మానంలో పొందుపరిచారు.

శాస్త్ర, సాంకేతిక వ్యవహారాలకు అధ్యక్షం వహించే తమ సహచరుడు, శ్రీ సి. సుబ్రహ్మణ్యం తీర్మానంలో యీ అంశాన్ని పొందుపరచటం జరిగిందని ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి. పి. ధర్ వివరించారు.

తీర్మానంలో ఇప్పుడు చేర్చబడిన యీ అంశాన్ని కార్యవర్గం ఆమోదించిందని ఆయన చెప్పారు.

తీర్మానంలో కొత్తగా చేర్చిన భాగం యిలా వుంది :

"విదేశి సాంకేతిక సహాయంపై మనం ఆధారపడటం తగ్గించటానికి ఆర్థిక విధానాన్ని, శాస్త్రీయ, సాంకేతిక విధానాన్ని సన్నిహితం చేయుట అవసరం. విదేశి సాంకేతిక సహాయంపై ఆధారపడితే ఆర్థికంగా భారం కావటం మాత్రమే కాకుండా సత్యంగా పెరుగుదల సాధించే శక్తిపై మనలకు తీరని ఆటంకం కూడా అవుతుంది. ఆహారఉత్పత్తి, విద్యుచ్ఛక్తి, రక్షణ పరికరాల ఉత్పత్తి రంగాలకు సంబంధించి, యావత్ వనరుల ప్రాథమికను మనం తయారుచేసుకొనగలిగేట్లుగా, మన దేశంలోని శాస్త్రీయ, సాంకేతిక సామర్థ్యమును బాగా పెంపొందించవలసిందిగా ఎ. ఐ. సి. సి. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది." అని ఆర్థిక విధాన తీర్మానంలో పొందుపరచారు.

శ్రీ ధర్ ప్రకటన

1 వ పేజీ తరువాయి

ప్రభావం వుండగలదని తాను ఆశిస్తున్నానని శ్రీ ధర్ అన్నారు.

పారిశ్రామిక రంగంలో కూడా కంపెనీల మరింతగా ఉత్పత్తిని పెంచి మరింత సమర్థంగా పని చేసేందుకు స్వల్ప కాలిక చర్యలు తీసుకొనబడగలవని శ్రీ ధర్ ప్రకటించారు. సాధ్యమయినంత తక్కువ వ్యవధిలో మనం ఆర్థికంగా ఉక్కు, ఎరువులు, చమురు, ఉత్పత్తి చేసి, చమురు శుద్ధి శక్తిని విస్తృతం చేసుకొనగలమన్న ఆశాభావాన్ని కూడా ఆయన ప్రకటించారు.

నాల్గవ ప్రణాళిక చివరి సంవత్సరంలో తగు చర్యలు తీసుకొనవిధే, ఏ పథకాలు చేపట్టాలన్న విషయం ఎంపిక చేయడంలో అయిదవ ప్రణాళికలో రెండు సంవత్సరాలు మనం వృథాచేసినట్లు కాగలదని ఆయన అన్నారు.

అయిదవ ప్రణాళిక ప్యూహాన్ని గురించి శ్రీ ధర్ ప్రస్తావిస్తూ, అయిదవ ప్రణాళిక దృక్పథ పత్రం వివిధ దేశాలలో ఖరారు అవుతున్నదని, అయితే భారత ప్రజల దారిద్ర్య నిర్మూలన కృషిని, దేశాన్ని స్వావలంబన వైపు గొనిపోవాలన్న లక్ష్యాలను అది దృష్టిలో పెట్టుకొనగలదని ఆయన అన్నారు. ఈ సందర్భంలో నవ భారత నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూచే రూపొందించబడిన 1956 పారిశ్రామిక విధాన తీర్మానం 5 వ ప్రణాళికకు మార్గదర్శకం కాగలదని ఆయన అన్నారు. ఈ తీర్మానం ప్రయోజనం విషయంలో గాని, లక్ష్యాల విషయంలో గాని దానిలో మార్పు చేయవలసిన అగత్యం కాని, దానిని విడనాడవలసిన అగత్యం రాని లేదని ఆయన అన్నారు.

సంయుక్త రంగాన్ని గురించిన చర్చను శ్రీ ధర్ ప్రస్తావించలేదు కాని, మొత్తం మీద పారిశ్రామిక విధానం పై చర్చను గురించి ప్రస్తావించి, 1956 తీర్మానం కొనసాగడం అవసరమని కార్యవర్గం అభిప్రాయపడిన విషయాన్ని పేర్కొన్నారు. దీని ఫలితంగా 5 వ ప్రణాళికలో ఆర్థిక వ్యవస్థలో కీలక రంగానికి చెందిన ఉక్కు, ఎరువులు, చమురు వంటి పరిశ్రమల ప్రముఖ పాత్రను మళ్లీరొక్కి చెప్పడం జరుగుతుందని ఆయన అన్నారు.

కొన్ని సిద్ధాంత సంబంధమైన, సాంకేతిక సంబంధమైన వివాదాల కారణంగా కొన్ని సంవత్సరాల క్రితం భారీ పరిశ్రమల రంగంలో పెట్టుబడులను విస్తృతం చేయడం జరిగిందని, వాటికి ప్రాముఖ్యత ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు రాంచీ భారీ ఇంజనీరింగ్ కర్మాగారానికి దాని జీవితకాలం ఉత్పత్తిపరిధి పెడ్డ అర్థవర్థ కలవని ఆయన అన్నారు.

5 వ ప్రణాళికలో చేర్చబడ్డ సాంఘిక న్యాయసాధనకు ఉద్దేశించిన కార్యక్రమాలను గురించి శ్రీ ధర్ ప్రస్తావిస్తూ, శ్రీ సి. సుబ్రహ్మణ్యంచే రూపొందించబడి, ఎ. ఐ. సి. సి. చే ఆమోదించబడిన అద్భుతమైన కార్యక్రమం 5 వ ప్రణాళికలో చేర్చబడగలదన్నారు. ఈ కార్యక్రమం పంచనీటి సప్లయి, మురికి వాడల నిర్మూలన, చిన్న రైతులు, నిమ్నవర్గాల వారికి తోడ్పడడం ఉపాధి కల్పించడం వంటి వాటికి ఉద్దేశించిన దని, ఈ కార్యక్రమాలకు దాదాపు 3300 కోట్ల రూపాయలు కేటాయించాలని తాము భావిస్తున్నామని శ్రీ ధర్ తెలిపారు.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థను తొలగించవలసిన సమయం ఆసన్నమైనదన్న కొందరి అభిప్రాయాలను గురించి ప్రణాళిక మంత్రి ప్రస్తావిస్తూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థ విధానం రద్దు చేయవలసిన అవసరం లేదని కార్యవర్గం అభిప్రాయపడిందన్నారు.

ఉత్పత్తి పెంపుదల అవశ్యకతను గురించి శ్రీ ధర్ ప్రస్తావిస్తూ, కొరత పరిస్థితులలో మనం కేవలం ప్రార్థనల ద్వారా దీదవారి బాధలను తొలగించజాలమన్నారు.

అయిదవ ప్రణాళిక పెట్టుబడి వ్యవస్థలో ప్రభుత్వ రంగానికి పూర్తి ప్రాముఖ్యత గలదని ఆర్థిక వ్యవస్థలో దానికి పూర్తి ఆధిపత్య స్థాయి వుంటుందని ఆయన అన్నారు.

అభివృద్ధి రేటు సమస్యను గురించి శ్రీ ధర్ ప్రస్తావిస్తూ ఆచరణ సాధ్యమైన అభివృద్ధి రేటును నిర్ణయించే కార్యక్రమంలో ప్రణాళికా సంఘం నిమగ్నమై వున్నదని అన్నారు. అభివృద్ధి, సాంఘిక న్యాయం పరస్పర విరుద్ధములై నవి కావని, అవి ఒకే బొమ్మకు రెండు ముఖాలవంటివని ఆయన అన్నారు.

సాంఘిక న్యాయం

సాంఘిక న్యాయానికి దారి తీసే అభివృద్ధిని సాధించడం అయిదవ ప్రణాళిక ప్రాథమిక లక్ష్యాలలో ఒకటని శ్రీ ధర్ అన్నారు. ఈ సందర్భంలో ప్రయివేటు రంగం పెద్ద ఎత్తున వినిమయ వస్తువులను ఉత్పత్తి చేయడానికి అనుమతించవచ్చునని ఆయన అన్నారు. అయిదవ ప్రణాళిక పెట్టుబడి విలువ పరిరక్షణకు ధరల స్థిరీకరణ అవశ్యకత గురించి శ్రీ ధర్ ప్రస్తావిస్తూ రానున్న రెండు సంవత్సరాలలో శాక సూనెలు కాయ ధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువుల ఉత్పత్తి పెంపుదలకు పెద్ద ఎత్తున కృషి జరగాలన్నారు.

నిన్న ఎ. ఐ. సి. సి. నిర్ణయించినట్లు ఆహారధాన్యాలకు వాణిజ్యం ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడం వల్ల మధ్య దళారులు నిర్మూలింపబడడం మాత్రమే కాక, ఆహార ధాన్యాల వర్తకులు ఉత్పత్తికి దోహదం చేసే పారిశ్రామిక విభాగాలకు పెద్ద మొత్తాలు పెట్టుబడి పెట్టడానికి వీలవుతుందని ఆయన అన్నారు. వర్తకంలో పెట్టుబడి పారిశ్రామిక పెట్టుబడిగా మారుతుందని, తద్వారా పేదలకు వున్న గుప్తధనం కూడా తగ్గుతుందని ఆయన అన్నారు.

కార్మిక సంఘాల మధ్య కక్షలు అంతమొంది పారిశ్రామిక సంబంధాలు మెరుగుపడాలని, ఉత్పాదక శక్తులతో శ్రామికవర్గం చేతులు కలపాలని శ్రీ ధర్ కోరారు.

భూసంస్కరణలు

భూసంస్కరణలను గురించి శ్రీ ధర్ ప్రస్తావిస్తూ, 1972 డిసెంబర్31 లోగా శాసనాలు ఆమోదించడం ద్వారా ఈ సంస్కరణలు తీసుకురావడం మాత్రమే కాక, మిగులు భూమిని భూమి లేని పేదలకు పంపిణీచేయడానికి ఒక కాల పరిమితినిర్ణయించాలని కూడా సూచించారు. మొత్తం సంస్కరణల కార్యక్రమం కాల నిర్ణయంతో కూడినదై నూడా అన్నారు. కొత్తగా భూమిని పొందినవారు ఉత్పత్తి శక్తిని అభివృద్ధి చేసుకొనడంలో తోడ్పడడానికి రూపొందించే కార్యక్రమాలలో రాష్ట్రాలకు సహకరించడానికి ప్రణాళికా సంఘం సిద్ధంగా వున్నదని ఆయన ప్రకటించారు.

పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి

పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితిని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఈ వర్షపల్ల భూపరిమితుల పల్ల అసమానతలు తగ్గగలవన్నారు. పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి క

బియ్యం, గోధుమల టోకు వ్యాపారం స్వాధీనం: ప్రభుత్వానికి ఎ.ఐ.సి.సి. ఆదేశం

కొన్ని నిత్యావసర వస్తువుల పంపిణీకి సమర్థవంతమయిన వ్యవస్థ ఏర్పాటుకు సూచన: తీర్మానానికి ఏకగ్రీవామోదం

ఇందూచానగర్, అక్టోబర్ 10: బియ్యం, గోధుమల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడానికి, నిత్యావసర వస్తువుల విషయంలో సమర్థవంతమయిన పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కాంగ్రెసు పార్టీ విన్న కేంద్రంలోని, రాష్ట్రాలలోని తన ప్రభుత్వాలకు అనుమతి ఇచ్చింది.

ఇందుకు సంబంధించిన ఒక తీర్మానాన్ని అఖిలభారత కాంగ్రెసు సంఘం నిన్న యిక్కడ ఏకగ్రీవంగా ఆమోదించింది. తీర్మానంపై 7 గంటలపాటు చర్చ జరిగింది.

ఎ. ఐ. సి. సి. రెండు రోజుల సమావేశం నిన్న ఉదయమే ఇక్కడ ప్రారంభమైంది.

తీర్మానాన్ని ప్రతిపాదించిన రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్, తీర్మానికి పలువురు సభ్యులు చేసిన సవరణలను త్రోసిపుచ్చారు. పంపిణీ విధానం క్రిందకు వచ్చే సరుకుల సంఖ్యను పెంచాలని పలువురు సభ్యులు తమ సవరణల ద్వారా కోరారు.

కార్యవర్గం ఆమోదించిన రూపంలోనే ఈ తీర్మానాన్ని ఎలాంటి మార్పు లేకుండా ఎ. ఐ. సి. సి. ఆమోదించింది. బియ్యం, గోధుమలు, చక్కెర, శాక నూనెలు, కిరసనాయిలు, స్టాండర్డ్ వస్త్రాలను ప్రభుత్వం పంపిణీ చేయాలని ఎ. ఐ. సి. సి. ఈ తీర్మానం ద్వారా కోరింది.

అటు గ్రామీణ ప్రాంతాలలోను, ఇటు పట్టణ ప్రాంతాలలోను దుర్భర వర్గాల అవసరాలను తీర్చే కృషికి నాంది పలకాలని ఎ. ఐ. సి. సి. సూచించింది.

ధరల పెరుగుదల పట్ల చాలామంది ఆందోళన వెలిబుచ్చారు. తీర్మానంలో కూడా ఆ ఆందోళన ప్రతిధ్వనించింది. ఈ విషయంలో తగు చర్యలు అవసరమని పార్టీ కోరింది. దేశం ఈ ఏడాది అత్యంత విషమమైన దుర్భిక్షాన్ని ఎదుర్కొన్నది అని శ్రీ సిద్ధార్థశంకర్ రే, శ్రీ పి. సి. సేతీలు చర్చా సమయంలో చెప్పారు. అయితే ఆహార రంగంలో పరిస్థితి కొద్ది సంవత్సరాల క్రితం ఉన్నంత అధ్వాన్నంగా ఈనాడు లేదని శ్రీ జగ్జీవన్‌రామ్ స్పష్టం చేశారు.

పి. ఎల్. 480 ద్వారా గాని ఇతరత్రా గాని ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోకుండానే పరిస్థితిని ఎదుర్కొనాలన్న కృతనిశ్చయాన్ని అటు నాయకులు ఇటు కార్యకర్తలు వ్యక్తం చేశారు. పంపిణీ విధానం విజయవంతం కావడానికి వీలుగా అవినీతిని, బ్లాక్‌మార్కెట్‌ను కటినంగా అణచివేయాలని అనేకమంది సభ్యులు కోరారు.

ధాన్యం సేకరణ, పంపిణీ పద్ధతులు విజయవంతమయ్యేటట్లు చేయడంలో పార్టీ కూడా మరుకుగా పాల్గొనాలని చర్చలో పాల్గొన్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రభృతులు నొక్కి చెప్పారు.

పంపిణీ సక్రమంగా జరగడానికి ప్రస్తుత పరిపాలనా యంత్రాంగాన్ని సమర్థవంతంగా మెరుగుపరచాలని తీర్మానంలో స్పష్టం చేయడం జరిగింది.

ముతకధాన్యాలు, సబ్సిడీలు, చేనేతవస్త్రాలు, అవుషధాలు, పాట్యగ్రంథాలు, అగ్గిపెట్టెలు, కాయధాన్యాలను కూడా ప్రభుత్వము పంపిణీ చేసే సరుకుల జాబితాలో చేర్చాలని సభ్యులు ప్రతిపాదించారు.

చక్కెర, జవుళి పరిశ్రమలపై సమస్య వచ్చింది. ఈ రెండు పరిశ్రమలను జాతీయం చేయాలని అనేక మంది సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రతిపాదించబడిన సవరణలను ఉపసంహరించుకోవలసిందిగా సభ్యులను శ్రీ జగ్జీవన్‌రామ్ కోరి, ఒప్పించారు.

ప్రభుత్వ పంపిణీ విధానం క్రిందకు వచ్చే సరుకులలో ఆహారధాన్యాలు మినహా మిగతా నాలుగు వస్తువులపై "అదుపును" మాత్రమే తీర్మానం నిర్దేశిస్తున్నదే కాని వాటి వాణిజ్యాన్ని స్వాధీనం చేసుకోవాలని కాదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరించారు.

సదరు దళారులు లాభాలు గడించే పద్ధతికి స్వస్తి చెప్పాలని శ్రీ అమూల్‌దేశాయ్ గుజ కోరారు. జవుళి, చక్కెర పరిశ్రమలను జాతీయం చేయాలని, నూలు పంపిణీని ప్రభుత్వం చేబట్టాలని శ్రీ నరసింగ్ నారాయణ్ పాండే యు. పి. శ్రీ డి. ఎన్. యాదవ్ బీహార్ సూచించారు. బ్లాక్ మార్కెట్లపై కటిన చర్య తీసుకోవాలని శ్రీ ప్రబోధ్‌చంద్ర పంజాబ్ సుప్రధానాన్ని నిర్మొహమాటంగా చెప్పమని కోరారు.

చక్కెర, సిమెంటు వంటి నిత్యావసర వస్తువులపై ఉత్పత్తి దశలోనే కంట్రోలు విధించడంవల్ల ధరలపెరుగుదలను నిరోధించవచ్చునని శ్రీ సీతారామ్ కేసరి బీహార్ సూచించారు.

అవినీతి, బ్లాక్ మార్కెటింగ్‌ల గురించి అధికారుల దృష్టికి తెచ్చేందుకు అన్ని స్థాయిలలో పార్టీ తరపున నిఘా సంఘాలను ఏర్పాటు చేయాలని శ్రీ సి. వి. ఎల్. నారాయణ ఆంధ్ర విజ్ఞప్తి చేశారు.

ఈ 16 న విడుదల కానున్న ప్రకాశం తపాలా బిళ్ళ

సమాజంలో మార్పుకోసం కాంగ్రెసు వాదులు దీక్షాయుతకృషి: ప్రధాని ఉద్బోధ

ఇందూచానగర్, అక్టోబరు 10: భారత దేశం 'చురుకంతో' పయనిస్తున్నదని, ప్రస్తుత ఆర్థిక ఇబ్బందులను త్వరలోనే అధిగమించగలమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న యిక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

కాంగ్రెసుపార్టీ ప్రభుత్వాల కార్యకలాపాలలో కొన్ని బంధనాలు కలవని, అయితే పార్టీ సమైక్యమై, విశ్వాసంతో గట్టిగా పని చేయకపోతే ఏ ఒక్కరిని నిందించి ప్రయోజనం లేదని ఆమె అన్నారు.

ప్రజలు కూడా మార్పు కొరుతున్నారు కాబట్టి మనం కూడా ఈ మార్పు కోసం కృషి చేయడానికి బదే తగిన సమయమని, ఇందుకోసం పార్టీనాయకులు, కార్యకర్తలు అన్ని గ్రామాలకు వెళ్లి రాజకీయ, సాంఘిక, ఆర్థిక సమస్యలపై ప్రజలలో చైతన్యం కలిగించాలని ప్రధానమంత్రి కోరారు.

పార్టీని పటిష్టం చేయటం కూడా అవసరమేనని, అయితే అతుకులబొంత వ్యవహారంగా కాకుండా, కాంగ్రెసు అధ్యక్షుడు అవసరమైతే ఎ. ఐ. సి. సి. రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏ మార్పులు చేయాలో ఎ. ఐ. సి. సి. ఎలా పనిచేయాలో చర్చలు జరిపితే బాగుంటుందని శ్రీమతి గాంధి సూచించారు.

కాంగ్రెసుపార్టీవారు ప్రభుత్వాన్ని విమర్శిస్తే, తాను అభ్యంతరం చెప్పబోనని అయితే ఎ. ఐ. సి. సి. సభ్యులు కూడా అప్పుడప్పుడు సమావేశమై పార్టీ కార్యకలాపాలను గురించి చర్చించుకోవాలని పార్టీని పునర్నిర్మాణం చేయాలని తాను కోరడమంటే వృద్ధులుగా ఉన్న సభ్యులను బయటకు పంపమని అర్థం కాదని, ఏమైనా పార్టీ కార్యకలాపాలను మెరుగుపరచడం అవసరమని ఆమె పేర్కొన్నారు.

పార్టీలో క్రమశిక్షణ అవసరమని ప్రధాని నొక్కి చెప్పారు.

ఈ నెల 16 న జారీకానున్న వేమన తపాలాబిళ్ళ

భారత్‌పై ధర్మయుద్ధం

పాక్ నాయకుని బీరాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 10: భారత్‌పై ధర్మయుద్ధం చేయాలన్న నినాదం పాకిస్తాన్‌లో మళ్లీ వినబడుతున్నది.

జస్టిస్ ఉజేమా—ఇ—పాకిస్తాన్ పార్టీ నాయకుడు మవులానా షా అహ్మద్ నూరానీ లాహోర్‌లో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ భారత్‌పై ధర్మయుద్ధం చేయడానికి తమ పార్టీ ప్రజలను సిద్ధం చేయగలదని చెప్పారని "డాన్" పత్రిక వ్రాసింది.

గత ఏడాది డిశంబరులో జరిగిన యుద్ధంలో పాక్ సేనల వోటమివల్లగాక, కుట్రల ఫలితంగానే పాకిస్తాన్‌కు అవమానం కలిగిందని, పాక్‌ప్రజలు భారత్‌పై ప్రతీకారం చేయాలని, కోల్పోయిన ప్రతిష్ఠను తిరిగి సాధించాలనీ నూరానీ అన్నారు.

భారతీదేవి మృతికి ప్రధాని సంతాపం

నెల్లూరు, అక్టోబరు 10: శ్రీమతి భారతీదేవిరంగా మృతికి సంతాపం తెలుపుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ ఎన్. బి. రంగాకు ఒక సంతాప సందేశం పంపారు. "శ్రీమతి భారతీదేవిరంగా సుంచి దేశసేవకురాలు. ఆమె మృతివల్ల మీకు కలిగిన నష్టానికి నా సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నాను" అని శ్రీమతి గాంధి శ్రీ రంగాకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

మాజీ లోక్‌సభ సభాపతి, బీహార్ మాజీ గవర్నర్ శ్రీ ఎం. అనంతశయనంఅయ్యంగార్ కూడా ఒక సందేశం పంపుతూ శ్రీమతి భారతీదేవి రంగా ఉత్తమ మహిళలలో ఒకరని అన్నారు.

కాకినాడ తీరంలో 8 మంది జాలర్ల గల్లంతు

కాకినాడ, అక్టోబరు 10: ఈ నెల 2, 3 తేదీలలో సముద్రంలో చేపలు పట్టడానికి వెళ్లిన 8 మంది జాలర్లు ఇంతవరకు తిరిగి రాలేదని తూర్పు గోదావరి జాలరుల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మల్లడుస్వామి ప్రకటించారు.

ఈ 8 మంది ఆచూకీ తెలుసుకోడానికి సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆశ్వారావుపేటలో హరిజన కాలనీ

హైదరాబాద్, అక్టోబరు10: ఖమ్మంజిల్లా కలెక్టరు శ్రీ గులాంజిలానీ, ఆశ్వారావుపేట గ్రామంలో బాపూజీ హరిజన కాలనీ ప్రారంభోత్సవం చేశారు. రు. 61,200 ఖర్చుతో ఏర్పాట్లు కూడా దానికి ఉన్నాయి.

ఈ కాలనీలో 34 గృహాలు నిర్మించారు. మంచినీటి బావి, రోడ్లు, విద్యుత్ సన్నయి ఏర్పాట్లు కూడా దానికి ఉన్నాయి.

పంజాబ్‌లో పరిస్థితి

రైల్వే గోడౌన్ లూటీకి గుంపు ప్రయత్నం: పోలీసులకాల్పులు

చండీఘర్, అక్టోబరు 10: సంగ్రూర్ జిల్లాలోని అమ్మాడ్‌ఘర్ వద్ద దర్జన్యానికి దిగిన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు నిన్న గాలోనికి కాల్పులు జరిపారు.

రైల్వేగోడౌన్‌ను లూటీ చేయడానికి గుంపు ప్రయత్నించినదని, పోలీసు కాల్పుల వల్ల జననష్టమేమీ జరుగ లేదని పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఎన్. తల్వార్ విలేఖరులకు తెలియ జేశారు.

పాంగ్రూర్, భాటిండాలలో సినిమా థియేటర్లకు, దుకాణాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పుపెట్టడానికి ప్రయత్నించిన గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

నంగాల్‌లో ఒక సినిమా థియేటరుకు నిప్పుపెట్టడానికి జనం ప్రయత్నించగా పోలీసులు వారిని చెదరగొట్టారు.

ఇదిలావుండగా అక్టోబరు 7వ తేదీన మోగాలో పోలీసు కాల్పులలో గాయపడిన మరో వ్యక్తి నిన్న మరణించాడు. దీనితో ఆరోజు కాల్పులలో మరణించిన వారి సంఖ్య మూడుకు చెరిగింది.

విజయవాడ తాలూకా ఆఫీసువద్ద

మార్క్సిస్టు స్త్రీల ప్రదర్శన: 12 మంది అరెస్టు

విజయవాడ, అక్టోబరు 10: నిన్న ఉదయం 150మంది మార్క్సిస్టుపార్టీ స్త్రీలు తాలూకా ఆఫీసు ఎదుట పికెటింగ్ చేశారు. అధికధరలకు వ్యతిరేకంగా పార్టీ చేస్తున్న ఆందోళనలో నిన్న 8 వరోజు శ్రీమతి మోటూరు ఉదయం నాయకత్వాన యీ ప్రదర్శనలు జరిగాయి.

పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. ప్రదర్శనలు మరో 3 రోజులు జరుగుతాయని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు వాణిజ్యం రద్దు

ఢాకా, అక్టోబరు 10: భారత్, బంగ్లాదేశ్‌లు తమ మధ్య సరిహద్దు వర్తకాన్ని రద్దు చేయాలని నిర్ణయించాయి.

ఉభయదేశాల వాణిజ్య ప్రతినిధివర్గాలు గత నాలుగు రోజులుగా ఇక్కడ సమావేశమై గత ఆరుమాసాలుగా కొనసాగిన వాణిజ్య ఒప్పందం పరిస్థితిని సమీక్షించాయి. ఎగుమతి, దిగుమతుల సమస్యలపై వీరు చర్చించారు

సి. ఐ. ఎ. కార్యకలాపాల పట్ల ప్రజల అప్రమత్తత

—ప్రధాని హెచ్చరిక

ఇందూచానగర్, అక్టోబరు 10: మన దేశంలో అమెరికా గూఢచారి సంస్థ కార్యకలాపాలపట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరించారు.

నిన్న యిక్కడ ఎ.ఐ.సి.సి. సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవాలని తమదేశం కోరడం లేదని అమెరికా విదేశాంగ మంత్రి ఇటీవల చేసిన ప్రకటనను ప్రస్తావించి అమెరికా విదేశాంగ విధానం ఈవిధంగా మారితే ముదావహమేనని, అయినా మనం అప్రమత్తంగానే వుండాలని అన్నారు.

రాంచీలో ఇటీవల కాంగ్రెసు కార్యకర్తల సభలో సి. ఐ. ఎ. గురించి తాను కొంత మాట్లాడానని, విదేశీ శక్తుల పట్ల జాగ్రత్తతో వుండడం మంచిదని, భారతదేశంలో ఇప్పుడు సి. ఐ. ఎ. చురుకుగా తన కార్యకలాపాలు సాగిస్తున్న విషయం అందరికీ తెలుసువని, అమెరికా మాటవినని విదేశీ ప్రభుత్వాలలో కొన్నింటిని కూలద్రోయడానికి సి. ఐ. ఎ. ఎలా ప్రయత్నించినదీ అమెరికన్లే తమ పుస్తకాలలో వ్రాశారని ఆమె పేర్కొన్నారని.

మన దేశానికి పంపబడుతున్న విదేశీ నిపుణులు, మేధావులు, సి. ఐ. ఏ. ప్రయోజనాలకు వినియోగపడు తున్నారని, ప్రభుత్వ మవులిక విధానాలను వ్యతిరేకించడంలో ఇక్కడి వారికి విదేశీవర్గాల మద్దతు లభిస్తున్నదని ప్రధాన మంత్రి తెలిపారు.

కాశ్మీర్‌పై రాజీప్రసక్తి లేదు

పాకిస్తాన్ ప్రకటన

ఇస్లామాబాద్, అక్టోబరు 10: జమ్ము, కాశ్మీర్‌లోని అధిన రేఖను అంతర్జాతీయ సరిహద్దుగా పరిగణించడంచ లేదని భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ చేసిన ప్రకటన సిమ్లా ఒప్పందాన్ని భారత్ తక్కువ అంచనా వేసినట్లు కనబడుతున్నదని పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న యిక్కడ అన్నారు.

ఈ వ్యవహారమంతా సిమ్లా ఒప్పందం ప్రకారమే జరిగిందని, కాశ్మీర్‌పై పాకిస్తాన్ ఎన్నడూ రాజీకి రాలేదని ఆయన చెప్పారు.

భోపాల్ జవుళిమిల్లులో అగ్నిప్రమాదం

ముగ్గురి మృతి

భోపాల్, అక్టోబరు 10: నిన్న సాయంత్రం ఇక్కడ ఒక జవుళి మిల్లులో అగ్నిప్రమాదం జరిగిన సంఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరి 22 మంది గాయపడ్డారు. వీరిలో ఎనిమిదిమంది పరిస్థితి విషమంగా ఉన్నది.

ఒక సిలిండరు ఆకస్మికంగా ప్రేలి మంటలు వ్యాపించినందువల్ల కార్మికులు మంటలలో చిక్కుకుని పోయారు. ఈ సంఘటన జరగగానే మిల్లును వెంటనే మూసివేశారు. దీనిపై మేజిస్ట్రేటు దర్యాప్తుకు ఉత్తర్వు జారీ చేయబడింది.

అస్సాంలో ఉద్రిక్తత

షిల్లాంగ్, అక్టోబరు 10: నౌగాంగ్, దారాంగ్ జిల్లాలలో నేడు కూడా ఉద్రిక్త పరిస్థితి కొనసాగింది. అల్లర్లకు గురి అయిన హోజాయ్, దాబాకా, మంగళదోయ్, హరూపేటియాలలో కర్ఫ్యూ ఇంకా అమలులోవున్నది. సైన్యం, పోలీసు దళాలు రాత్రింబవళ్లు కల్లోలిత ప్రాంతాలలో గస్తీ తిరుగు తున్నాయి.

బీబీనగర్-నడికుడి రైలుమార్గం నిర్మాణం వచ్చే ఏడాదే చేబట్టాలి:

రైల్వేమంత్రికి ముఖ్యమంత్రి లేఖ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 10: బీబీనగర్ నుంచి నడికుడి వరకు కొత్త రైలుమార్గం నిర్మాణాన్ని, మాచెర్ల— గుంటూరు రైలు మార్గాన్ని బ్రాడ్‌గేజిగా మార్చడాన్ని వచ్చే ఏడాది రైల్వే మంత్రిత్వ శాఖ అమలు జరిపే కార్యక్రమములో చేర్చాలని గట్టిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రైల్వేమంత్రి శ్రీ టి. ఎ. పాయికి తీవ్ర దోరణిలో ఒక లేఖ వ్రాశారు. బీబీనగర్— నడికుడి రైలు మార్గం నిర్మాణాన్ని వాయిదా వేయాలని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్లు వచ్చిన వార్త పట్ల శ్రీ నరసింహారావు తమ విస్మయాన్ని ప్రకటించారు. కొత్త రైలు మార్గం నిర్మాణాన్ని వచ్చే ఏడాది కార్యక్రమంలో చేరుస్తామని ఇదివరకటి రైల్వే మంత్రి శ్రీ హనుమంతయ్య వాగ్దానం చేశారని, దాని ప్రాతిపదికనా ఆ మార్గం నిర్మాణం వచ్చే ఏడాది ప్రారంభం కాగలదని తామనుకున్నామని, కాబట్టి రాష్ట్రప్రభుత్వము పోటీ ఇచ్చినదని ఆయన తెలిపారు. బీబీనగర్— నడికుడి రైలుమార్గం లాభదాయకమైనదని సర్వేలో తేలినదని, ఆర్థికంగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కోసం ఈ రైలుమార్గం నిర్మాణాన్ని వెంటనే చేబట్టాలని ఆయన కోరారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు నుంచి 16 లక్షల టన్నుల ఆహారధాన్యాలను తరలించడానికి మూడు, అయిదేండ్లపాటు 25 వేల బండికి ఉపాధి కల్పించడానికి ఈ మార్గ నిర్మాణం దోహదిస్తుంది.. సికింద్రాబాద్—విజయవాడ, సికింద్రాబాద్— మద్రాసుల మధ్య ప్రయాణ దూరం కూడా గణనీయంగా తగ్గుతుంది.

మైనారిటీ వర్గాలు బలహీనంగా వుంటే దేశం పటిష్టం కాదు: ప్రధాని ఉద్ఘాటన

ఇందూచానగర్, అక్టోబరు 10: పాకిస్తాన్ సమీప బలహీనమైన పొరుగుదేశంగా వుండాలని ఎన్నడూ భావించలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

ఏ. ఐ. సి. సి.లోని అల్పసంఖ్యాక వర్గాల ఉప సంఘం సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాకిస్తాన్‌ను భారత్ ఎన్నడూ బలహీన పరచలేదని, కాని మతప్రాతిపదికగా ఏర్పడిన పాక్ ప్రభుత్వం జీవిత వాస్తవాలను గుర్తించక తన అనేక చిక్కులను కొని తెచ్చుకున్నదని అన్నారు.

భారతదేశం ఎల్లప్పుడూ లౌకిక విధానాన్ని అనుసరించినదని, అయితే ప్రతికాంగ్రెసువాది లౌకిక ప్రజాస్వామ్యం కలవారని మేము చెప్పలేమని, కాని కాంగ్రెసు పార్టీ మాత్రం ఈ విధానానికి అంటిపెట్టి వున్నదని ఆమె పేర్కొన్నారు.

అల్పసంఖ్యాక వర్గాల వారు బలహీనంగా వున్నంతకాలం దేశం ఎన్నటికీ పటిష్టం కాజాలదని ఆమె వక్కాణించారు.

అల్పసంఖ్యాక వర్గాల సమస్యలను జాతీయ సమస్యలుగా భావించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ఇలాకాక పైనారిటీ వారు స్వయంగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించుకుంటే వారు ఆశించిన అభివృద్ధి సాధించడం కష్టమవుతుందని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

తూర్పుజర్మనీ గుర్తింపు

శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు హర్షం

విజయవాడ, అక్టోబరు 10: కాంగ్రెస్, జి. డి. ఆర్. పక్షాల మంత్రి ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యులు శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు మొన్నటి ప్రకటనలో తూర్పుజర్మనీకి పూర్తి దౌత్యసంబంధాలు ఇవ్వాలని భారతప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం తెలిపారు.

శ్రీ శ్రీనివాసరావు తూర్పు జర్మనీ రాయబారి శ్రీ హెచ్. ఫిషర్‌కు ఒక టెలిగ్రాం పంపుతూ రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింతగా పెంపొందగలవని ఆశిస్తున్నామని తెలియజేశారు. దక్షిణవియత్నాంచాలా కాలక నిష్పక్ష ప్రభుత్వానికి భారతదేశం దౌత్య గుర్తింపు త్వరలో ఇవ్వాలని శ్రీ శ్రీనివాసరావు కోరారు.

సిమ్లా ఒప్పందం అమలులో

'నిరాశాజనకమైన' భారత్ వైఖరి: పాకిస్తాన్ ఆరోపణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 10: జమ్మూ, కాశ్మీర్‌లో అధీన రేఖ గుర్తింపు కార్యక్రమము కొనసాగకుండా తాము జాగు చేస్తున్నట్లు భారత్ చేసిన ఆరోపణ నిజం కాదని పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న యిక్కడ అన్నారు.

త్వరగా పరిష్కారం కుదరడానికే పాకిస్తాన్ ఎల్లప్పుడూ కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు.

సిమ్లా ఒప్పందాన్ని అమలుపరచడానికి భారత్ నిశ్చయించుకున్నదని భారత ప్రధాని, విదేశాంగమంత్రి ఇటీవల చేసిన ప్రకటనల పట్ల ఆయన హర్షం తెలిపారు. కాని ఒప్పందం అమలు విషయంలో భారత్ వైఖరి నిరాశాజనకంగా ఉన్నదని ఆయన ఆరోపించారు.

ఆకాశవాణి

గురువారం, అక్టోబరు 12

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 6.55 పాడి— పంట 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పరిచయం 7.45 లలితసంగీతం 8.20 విజయవాడవారి మ. 11.45 పాటశాలకు 12.05 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్ 12.20 హిందీ పాటము 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 వయొలిన్ సా. 5.30 కె. టి. కాట్టికర్ 5.55 సుభసంధారం 6.30 బాలవిహార్ 6.55 పేద్య సమాచారం 7.00 కథానిక 7.15 ఇల్లా వాకిలి 7.45 చిత్రసీమ 8.15 ఎం. బాలమురళీకృష్ణ 8.45 జానపదగేయాలు 9.15 సంగీత చర్చ 9.30 రూపకం 9.45 గానమధ 10.00 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్ 10.30 ప్రసారసమాప్తి

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 7.05 లలిత సంగీతం 7.30 ఫిల్మ్‌గానే 8.10 చిత్రసీమ 9.00 కె. డి. కాట్టికర్

మ. 2.00 ఫిల్మ్‌గానే 2.50 సుగం సంగీత్

సా. 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 ఫిల్మ్‌గానే 7.05 కర్ణాటక సంగీతం 7.20 భారత దర్శిని 7.50 వార్తా లహరి 8.05 రాష్ట్రీయ గీత్ 8.25 నారాయణరావ్ వ్యాస్ 9.00 నైరంగ్ 9.30 కె. డి. కాట్టికర్ 9.45 నైరంగ్ 10.30 ప్రసారసమాప్తి

విజయవాడ

(357.1 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పాలం పనులు 6.55 ప్రబోధ గేయాలు 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పరిచయం 7.45 సుబద్ధ సంగీత్ 8.20 మిరియాల వెంకటరత్నం: నాదస్వరం

మ. 11.45 పాటశాలకు 12.05 చల్లపల్లి కృష్ణమూర్తి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పనిడి పంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 మిరియాల వెంకటరత్నం: నాదస్వరం 2.10 చిత్ర తరంగిణి

సా. 5.30 హైదరాబాద్ వలె 5.55 సుభసంధారం 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 స్థానిక ప్రకటనలు 6.20 గ్రామలక్ష్మి 6.30 నవరస్ 6.45 చిత్రతరంగిణి 6.50 కబుర్లు 6.55 పేద్యసమాచారం 7.00 రసమాధురి 7.15 పంటసీమలు 7.45 యువభారతి 8.00 పురవేదిక 8.30 లలితసంగీతం 9.15 లలితసంగీతం 9.30 రూపకం 9.45 పన్నాలాల్ ఘోష్: వేణువు 10.00 చల్లపల్లి కృష్ణమూర్తి 10.30 ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.35 సంగీతం

(మిగతా 5 వ కాలంలో)

(8వ కాలం తరువాయి)

సుప్రభాతం 7.25 సంగీతమంజరి 7.40 వి. ఆర్. సుబ్బారావు: గాత్రం 9.04 చిత్రగానం

మ. 11.30 ఆంధ్ర సంగీతం 11.50 వాద్యసంగీతం 12.04 వయొలిన్ 12.50 ఆర్. బాలసరస్వతీదేవి 1.04 చిత్రగానం 1.30 వయొలిన్ 2.10 వాద్యగోష్ఠి 2.30 కమలాబాయ్: గాత్రం

సా. 5.00 ప్రకటనలు 5.04 టి. వి. శంకరనారాయణన్ 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.04 జ్ఞానం సుబ్రహ్మణ్యం 9.15 సంస్కృత కార్యక్రమము 10.15 చిత్రగానం 10.30 ఎస్. బాలచందర్ వీణ 11.04 ప్రసారసమాప్తి



ఎక్కడ లైఫ్‌బాయ్ ఉన్నదో అక్కడ ఆరోగ్యము ఉన్నది
లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానం చేస్తే మీకు పరిశుభ్రంగా ఉంటుంది. తాజాగా, హాయిగా వుంటారు. లైఫ్‌బాయ్ వాడకం మీకు ఆరోగ్య ప్రదమైనది. జ్ఞాపకం వుంచుకోండి.
లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది
లింటాస్ - L 75-140 TL
హిందుస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ఎ. ఐ. సి. సి విశేషాలు:

ప్రతినిధులకు, ప్రేక్షకులకు, వక్తలకు కొరత

ఇందూచానగర్, అక్టోబరు 10: నిన్న యిక్కడ ప్రారంభమయిన అఖిలభారత కాంగ్రెసు సంఘం సమావేశాలకు చాలా తక్కువ మంది హాజరయ్యారు.

చర్చలో పాల్గొంటామని పేర్లు ఇచ్చిన వారు చాలామంది గైరు హాజరు అయినారు. ముందు పేర్లు ఇచ్చినవారు చర్చలో పాలొన్నారు. మొత్తం 700 మంది సభ్యులలో సగం మంది మాత్రమే నిన్నటి సమావేశానికి హాజరైనారు. అత్యంత కళాత్మకంగా అలంకరించబడిన సందిరిలో జనం కూడా చాలా సెలుగా ఉన్నారు. లయోరభాగ్యం టోరు వ్యాపారానికి సంబంధించిన తీర్మానానికి ఏకగ్రీవ ఆమోదం.

విదేశాల నుంచి పరిశీలకులు

ఇందూచానగర్లోని అధికార స్థానమైన బాల్ సొసైటీస్ పార్టీకి చెందిన 9 మంది సభ్యులలో పాల్గొన్న ఒక ప్రతినిధిబృందం ప్రొఫెసర్ పిట్సిలత్ ఆయినాను నాయకత్వాన ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరయింది. ఈ ప్రతినిధిబృందం వచ్చినప్పుడు సభికులు లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు.

ఆ ప్రతినిధిబృందం వేదికపై భారత ప్రధానమంత్రి పక్కనే కూర్చున్నారు. వారి 9 దేశాలనుంచి, ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు నుంచి కూడా పరిశీలకులు వచ్చారు.

అలా ప్రతినిధిబృందం వేదికపై భారత ప్రధానమంత్రి పక్కనే కూర్చున్నారు. వారి 9 దేశాలనుంచి, ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు నుంచి కూడా పరిశీలకులు వచ్చారు.

గంటల పంచాంగం

శ్రీ పరీధావినం. ఆశ్వయుజ శుద్ధ చవితి 1972సం. అక్టోబరు 11 బుధవారం బు. చవితి రా. 10–32, అనూరాధ తె. 6–00, వర్జ్యం ఉ. 7–25 ల 9–13 కు.

శు. పంచమి అక్టోబరు 12 గురువారం బు. పంచమి రా. 1–09, జ్యేష్ఠ పూర్తి, వర్జ్యం వ. 12–19 ల 2–07 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొవరించిన
బహుపర యుత్రియమగు తమసంబుపకగు దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీపరీధావి సం. ఆశ్వయుజ శుద్ధ చవితి
బుధవారం

ఆంధ్రప్రదేశ్‌లో రైలు మార్గాలు

అదేమి విచిత్రమో, ఆంధ్రప్రదేశ్ ఎలగానే ప్రతిఅభివృద్ధి కార్యక్రమానికి తుక్కెదురవడం పరిపాటి అయిపోయింది. ఏపథకం తలపెట్టినా దానికి తగినవిధంగా డబ్బు లభ్యంకాదు. ఇటువంటి పథకాలను ఎన్నింటినైనా పేర్కొనవచ్చు. బృహత్పథ కాలయిన నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టుల విషయంగూడా ఇట్లాగే నడుస్తున్నప్పుడు చిల్లరపథకాల సంగతి ఇక చెప్పడం దేనికి? ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరతఅయి, శ్రీశైలం ప్రాజెక్టును కేంద్రం తీసుకొని నిర్వహించడం బాగుంటుందన్న వాదం రాగా, ఆ వాదాన్ని గురించి, ఆ అభ్యర్థనను గురించి పట్టించుకున్నవారు కన్పించలేదు.

ఇది ఇట్లావుండగా సిద్ధాన్నం అనుకున్న బీబీనగర్—నడికుడి రైలు మార్గం నిర్మాణం; గుంటూరు— మాచర్ల మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చడం పథకాలు తీరా వట్టిపోవడం సంభవించేసరికి వివరికైనా విచారం కల్గుతుంది. ఇది ఇట్లా ఎందుకు జరుగుతున్నదా అన్న అనుమానము, శంక గూడా కల్గుతాయి.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఏవో జంటమార్గాలు తప్ప, ప్రత్యేకం రైలుమార్గం అంటూ నిర్మించిందిలేదు. ఈ లోగానే రాష్ట్రంలో రవాణా అవసరాలు అమితంగా పెరిగాయి. సికింద్రాబాదు కేంద్రంగా దక్షిణ మధ్యరైల్వే ఏర్పడిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో కొంత కాకపోతే కొంతవరకైనా కొత్త రైలు మార్గాలు ఏర్పడే అవకాశం ఏర్పడవచ్చుననుకున్నవారు వున్నారు. ఇప్పుడు అదిగూడా అడియాసేఅని తేలిపోయింది. కొత్త రైలుమార్గాలను ఈ సంవత్సరం చేపట్టడమూ, వచ్చే సంవత్సరం చేపట్టడమూ అన్నది అసలు సమస్య కానేకాదు. అసలు సమస్య ఏమంటే, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైలుమార్గాల అవసరం వున్నదా లేదా అన్నదే! అవసరం వున్నదనుకుంటే ఆ రైలు మార్గాల నిర్మాణ కార్యక్రమాన్ని నిరాలస్యంగా చేపట్టవలసి వుంటుంది.

ఇందుకు అనేక కారణాలువున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడినతనం తగ్గి, రాష్ట్రం అభివృద్ధిమార్గంలో పడాలంటే, ఒక్క రోడ్డు రవాణాసౌకర్యాలే గాక, రైలుమార్గపు సౌకర్యాలుగూడా పెరగాలి. ముఖ్యంగా ఇప్పుడు సంకల్పించి, త్రిశంకుస్వర్గంలో చేరిన బీబీనగర్ నడికుడిమార్గాన్ని, గుంటూరు మాచర్ల బ్రాడ్‌గేజ్‌మార్గాన్ని తక్షణం చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో సరకుల నిర్నిబంధ రవాణాకు ఈ రెండు మార్గాలు చాలా అవసరం. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ మీదుగా పోతున్న మద్రాసు బొంబాయి, మద్రాసు ఢిల్లీ, మద్రాసు హౌరా మార్గాలకు లింకు మార్గాలను నిర్మాణం చేయాలి. ఆ లింకు మార్గాలు నిర్మాణం అయినప్పుడు దేశంఅంతా ఒక్కత్రాటిమీదికి వచ్చినట్లయి, ఎన్నో ప్రతిబంధకాలు తీరి, అనేక విధాలయిన ఉపయోగాలు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనేగాక, అఖిలభారతవర్గానికి సంభవిస్తాయి. సరుకుల రవాణాలో ఇప్పుడు వున్న అనేకమైన రద్దీలు తగ్గిపోతాయి.

ఇటువంటి విషయాలలో రైల్వే బోర్డువారు ఇట్లా ప్రయోజనాత్మకంగా ఆలోచింపగల్గినప్పుడు దేశం త్వరితగతిని అభివృద్ధిచెందడమే గాక, దేశంలో వెనుకబడివున్న ప్రాంతాలు అభ్యున్నతి చెందడానికిగూడా మార్గం ఏర్పడుతుంది.

పాఠకుల లేఖలు

పరీక్షా ఫలితాలు

ఆర్యా,

జూనియరు హిందీ పండితుల పరీక్షలు మే నెలలో అయినవి. ప్రభుత్వమువారు మాతో జరిపిన ఉర్దూ, తెలుగు జూనియరు పండితుల పరీక్షా ఫలితములు సరిగా ఐదు వారముల క్రితము ప్రచురించి యుండిరి. కాని నేటి వరకూ జూనియరు హిందీ పండితుల పరీక్షా ఫలితములు ప్రకటించబోవుట చాలా ఆలస్యమగుచున్నది. కొంతమందివి ఉద్యోగములకు వెళ్ళగా వారు సర్టిఫికేటు అడుగుచుండిరి. నాలుగు నెలలయినా రిజల్టు రాలేదంటే నప్పరున్నారు. ప్రభుత్వమువారు తక్షణం ఫలితాలు ప్రకటింప ప్రార్థన.

రాజమండ్రి) వి. సత్యనారాయణ

ఇంటి అద్దె అలవెన్సు

ఆర్యా,

మన ఆంధ్ర ప్రభుత్వము నిజవేతనమునకు డి.ఏ.ను కొంత భాగమును కలిపి ఇంటి అద్దె అలవెన్సు మంజూరు చేస్తూ జి. వో. నెం. 1541— తేది 6—8—70 లో ఒక ఉత్తరువును జారీ చేసింది. ఈ ఉత్తర్వు అన్ని మేనేజిమెంట్లకు వర్తింపజేశారు. దాని ఒక సంవత్సరము జరిగిన పిదప లెటరు నెం. 1974. తేది 21—9—71 పైనాన్స్ ఒక ఉత్తరువు జారీ చేస్తూ పై యింటి అద్దె అలవెన్సు అనగా నిజవేతనమునకు డి.ఏ.తో కలిపి యింటి అద్దె అలవెన్సు యిచ్చుట అను దానిని మునిసిపల్ ఏరియాలో నున్న ఎయిడెడ్ పాఠశాలలకు వర్తించదని చెప్పినారు. ఒక ఏరియాలో నున్న కొందరి ఉపాధ్యాయులకు అవర్తించకుండుట ఆశ్చర్యకరంగా వున్నది. అదేవిధముగా 8 కి. మీటర్ల లోగిలున్న నున్న అన్నిపాటశాలలకు యింటి అద్దె అలవెన్సు జి. వో. వున్న యిచ్చుటలేదు. పై అలవెన్సు విషయాలలో ప్రభుత్వానికి ఎన్నో విధాలుగా విన్నవించుట జరిగినది. కానీ యింతవరకు ఏలాటి ఉత్తరువులు రాలేదు. గనుక ప్రభుత్వము పై విషయమై శ్రద్ధ వహించి ఎయిడెడ్ పాటశాలలకు జరిగిన అన్యాయాన్ని గమనించి తగు ఉత్తరువులు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను

వి. కృష్ణమూర్తి,
కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్,
(కడప.)

ప్రభుత్వోద్యోగులకు గృహ వసతి

ఆర్యా!

సెప్టెంబరు 20, 1972 నాటి మీ దినపత్రికలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులకు గృహనిర్మాణ పథకం చేపట్టనట్లు వార్త వెలువడినది. ప్రభుత్వం శంఖవిధంగా సమాజములో ఆర్థికంగా వెనుకబడినవారి శ్రేయస్సుకొరకు పథకాలు చేపట్టడం ఎంతైనా సంతోషించ దగిన విషయం.

కొన్ని పై ప్రకటనయందు "ప్రభుత్వోద్యోగులు" అని మాత్రమే ఉన్నది కాని స్థానిక సంస్థలలో పనిచేయు ఉపాధ్యాయ, తదితర ఉద్యోగ బృందముల వారి విషయం స్పష్టీకరింప బడలేదు. ఉపాధ్యాయులలో అధిక సంఖ్యాకులు ఇట్టి సంస్థలలో పని చేయువారుగనే వున్నారు. వారిలో చాలమంది స్వంతగృహవసతిలేనివారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందినవారు. అట్టివారిని విస్మరించుట పాడిగాదు. కావున ఈ గృహనిర్మాణ పథకమును ప్రభుత్వోద్యోగులు, తత్సమానులు అన్న కృత్రిమ అంతరములను పాటించక ప్రభుత్వము విశాల దృక్పథముతో అన్ని వర్గముల ఉద్యోగులకు విస్తృత పరచవలసినదిగా ప్రార్థించుచున్నాము.

ఉపాధ్యాయ బృందము,
పరిషత్ హైస్కూలు
శ్రీశైలం.

ధాన్యాల టోకు వ్యాపారం: కొన్ని తాపుమార్లు

ఆహార ధాన్యాలలో టోకు వ్యాపారాన్ని జాతీయం చేస్తారనే వార్తలు రైతులలో కలవరాన్ని కలిగించింది. ఇక ప్రభుత్వం ద్వారా ఈ వ్యాపారం జరగనున్నదనే నిర్దయం రైతుల నెత్తిన మరొక మొట్టికాయ తగిలినట్టు అనిపించింది. భూపరిమితుల చట్టం కంటే తీవ్రమైన పరిణామాలు దీనివల్ల రాగలవని రైతులు అనుకుంటున్నారు.

ఆదాయానికి హద్దులు

భూపరిమితుల చట్టం వల్ల భూవసతికి హద్దులు ఏర్పడితే, ఆహారధాన్యాల టోకు వ్యాపారం జాతీయం వల్ల ఆదాయాలకు కూడా పరిమితులు ఏర్పడినట్టు రైతులు భావిస్తున్నారు: ధాన్యాల టోకు వ్యాపారం ప్రయివేటు రంగంలో వున్నప్పుడు, రకరకాల వ్యాపారాలు ధాన్యాలు కొనడానికి రైతుల దగ్గరకు వచ్చేవారు. మార్కెట్‌లో ధరల పోటీ వుండేది. ధరను బట్టి, సమయాలను బట్టి రైతులు తమ ధాన్యాలను విక్రయించుకొనే స్వేచ్ఛను కలిగివుండేవారు. రైతు స్థితిగతులనుబట్టి వండిన పంటలమీద వచ్చే ఆదాయం రకరకాలుగా వుండేది. ఇది ఆర్థిక వ్యత్యాసాలకు, ఆదాయాల వ్యత్యాసాలకు దారి తీస్తున్నదనే వాదనలు వుండేవి. ఆర్థికస్తోమత కల రైతులు అంటే పెద్ద రైతులు లాభాలు పొందుతున్నారని, ఆర్థికస్తోమత లేని చిన్నరైతులు నష్టాలపాలు అవుతున్నారని, విమర్శలు వుండేవి. ప్రభుత్వం ధాన్యసేకరణకు "లెవీ" విధానాన్ని అనుసరించినా, విక్రయాలకు స్వేచ్ఛ, అందుకు తగిన వ్యాపార వర్గాలు వున్నందున, ఆ విధానాలు అంతగా బాధించేవి కావు. మొత్తం మీద నాలుగు డబ్బులు ఎక్కువగా రాగలవన్న ఆశ వుండేది. కాని ఇప్పుడీ అవకాశాలు తగ్గిపోగలవని రైతులు బాధ పడుతున్నారు. వండించుకున్న పంటలమీద ఎక్కువ ఆదాయాన్ని రాబట్టే అవకాశాలను కూడా లేకుండా చేయడం అన్యాయంగా వున్నదంటున్నారు. ఇది తమ ఆదాయాలకు హద్దులు ఏర్పరచడం కాక మరేమిటని ప్రశ్నిస్తున్నారు.

బాధ్యత-శ్రద్ధ

ధాన్యాల వ్యాపారస్థులతో రైతులకు కొన్ని సంబంధాలు అనుబంధాలు వున్నాయి. అందులో ప్రధానమైనది ధరల సంగతి. ఏ రకం ధాన్యానికి ఎంత ధర? ఎంత తూకం? ఎప్పుడు డబ్బు చెల్లిస్తారు? ఎప్పుడు బట్వాడా తీసుకుంటారు? వగైరాలలో రైతుకు వ్యాపారికి మధ్య సాంప్రదాయబద్ధమైన కొన్ని వ్యాపార నీతులు, మాటుకు కట్టుబడి వుండటాలు వున్నాయి. దీనివల్ల రాబట్టే ధరలలో, రావలసిన సొమ్ములో అంటే పరపతి వసతులలో కొన్ని అలవాట్లు వున్నాయి. కాని ప్రభుత్వోద్యోగుల ద్వారా లేదా సహకార సంఘాల ద్వారా ధాన్యాల డక్షిను వ్యాపారాన్ని సాగింప జేసినప్పుడు తమ అలవాట్లు, పద్ధతులు అమలు కావని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికార వర్గాల నిర్లక్ష్యం, రాజకీయ శక్తుల పాక్షిక దృష్టి, డబ్బు చెల్లింపులో అగమ్యగోచర స్థితి ఏర్పడుతుందని అనుకుంటున్నారు. ఇందులో గతంలో పొందిన అనుభవాలు వారిచేత ఈ విమర్శలు చేయిస్తున్నాయి. ప్రయివేటు వ్యాపారులలో వుండే బాధ్యత—శ్రద్ధ, వ్యాపార లక్షణాలు ఉద్యోగ బృందాలలో సహకార సంఘాల ప్రజాప్రతినిధులలో వుండవని తలపోస్తున్నారు.

నిరుద్యోగ వ్యాప్తి

గ్రామీణులలో పెక్కుమంది ప్రయివేటు టోకు వ్యాపారుల మీద జీవనోపాధికి ఆధారపడుతున్నారు. కమిషన్ ఏజెంట్లుగా, మారుబేరగాళ్ళుగా, గుమాస్తాలుగా, లారీల యజమానులుగా, తూకందార్లుగా, మిల్లు కూలీలుగా జీవించేవారు వేల సంఖ్యలో వున్నారు. ఇదొక ప్రత్యేక వ్యవస్థగా ప్రయివేటు టోకు వ్యాపారులు రూపొందించారు. వారి మధ్య రకరకాల ఆర్థిక సంబంధాలు పెనవేసుకొని వున్నాయి. మరి వారి సంగతి ఇకముందు ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. తమ సర్వీసును గవర్నమెంటు వినియోగించుకొనగలదనే భావం కల వారికి కూడా, ప్రయివేటు సర్వీసులో వున్న సదుపాయాలు గవర్నమెంటు సర్వీసులో వుంటాయా అని ప్రశ్నిస్తున్నారు. ఇలామొత్తం మీద చిన్న జీతాలవారు పెక్కుమంది తమభవిష్యత్తునుగురించి భయపడుతున్నారు.

మరొక కొత్తవర్గం

ఇక రైతులలో కొంతమంది, చిన్న పెద్ద అనే వ్యత్యాసం లేకుండా ఆహార ధాన్యాల వ్యాపారాలు చేస్తున్నారు. వ్యవసాయం మీద వచ్చే రాబడితో పాటు, ఈ రకం వ్యాపారం రీత్యా కూడా ఆర్థికంగా మెరుగైన పరిస్థితిని అందుకున్నారు. ఈ రీత్యా "ధనికులు" అని పించుకున్న "కొత్తవర్గం" — చిన్న రైతుల నుంచి పెరిగిన సందర్భాలు కూడా గ్రామాలలో వున్నాయి. ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని జాతీయం చేయడం వల్ల ఇకముందు, చిన్న రైతు కుటుంబాల వారు వ్యాపార పద్ధతులలో "పై మెట్టును" అందుకొనే అవకాశాలు తగ్గిపోతున్నవని కలవరపడుతున్నారు. ఇందులోనే మిల్లర్లు, లారీలు, బస్సీల యజమానులు, వడ్డీ వ్యాపారులు ప్రయివేటు కంపెనీలవారు పెక్కుమంది వున్నారు. వారి విమర్శలలో వినవస్తున్న వానిలో ముఖ్యమైనవి—

కొన్ని ప్రశ్నలు

ఒకప్పుడు చిన్న పెట్టుబడిదారులుగా బసులు నడిపే అవకాశం వుండేది. బసుల జాతీయకరణతో కొన్ని జిల్లాలలో ఆ అవకాశాలు తగ్గాయి. చిన్నచిన్న లియ్యం మిల్లుల వడుగుకొనే అవకాశాలు వానిమీద వచ్చిన ఆంక్షలతో తగ్గాయి. ఇప్పుడు ధాన్యాల టోకు వ్యాపారం జాతీయం చేయడంతో అందులో కూడా "నాను" లేకుండా పోతున్నది. గ్రామాలలో ఈ రకం పరిస్థితులను కలిగిస్తున్న ప్రభుత్వం పట్టణాలలో కూడా ఎందుకు కలిగించదు? వ్యవసాయం చేసుకుంటూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడం తప్పా? వ్యాపారాలు చేసుకుంటూ వ్యవసాయం మీద వచ్చే వారిని కాదనగలమా? పారిశ్రామికుల వ్యవసాయక్షేత్రాలు, తోటలు వనాల సంగతి ఏమిటి? అంటువంటి పరిశ్రమలు ఇక్కడి మైనవిగా వుండవన్నారు 'ఆనేంత' ఆలోచనలు చేస్తున్నారు.

కొందరి ఆందోళన

పాత బస్సీలలో నివశిస్తూ, గ్రామీణ సంబంధాలు కలిగివుండి, వర్తక వ్యాపారాలు కొనసాగించే వారికి కూడా ఆహారధాన్యాల టోకు వ్యాపారం జాతీయకరణ నిర్ణయం ఆందోళన పుట్టించింది. ఇకనుంచి తాము ఏ రకంగా వ్యవహరించాలనే ఆలోచనలు సాగిస్తున్నారు. ఇంత కాలంగా రైతులు—వడ్డీ వ్యాపారులు—మిల్లర్లు కమీషన్ ఏజెంట్లమీద ఆధారపడిన తాము ఇకనుంచి గవర్నమెంటు ఉద్యోగుల మీదనే ఆధారపడక తప్పదన్న దోరణిని పెంచుకుంటున్నారు. "ఫీకటి బజారు" నిధుల వినియోగానికి, పెంపకానికి కొత్త మార్గాలను అన్వేషిస్తున్న వారు కూడా లేకపోలేదు.

మొత్తం మీద చెప్పాలంటే, ఆహారధాన్యాల టోకు వ్యాపారం జాతీయకరణ వల్ల— గ్రామాలలోను, బస్సీలలోను పెరుగుతున్న కొత్త రకం, రైతాంగ వ్యాపార వర్గం పూర్తిగా దెబ్బతినిపోతుంది: అటు ఆదాయం పన్ను శాఖ వారికి, ఇటు అమ్మకం పన్నుశాఖ వారికి అందుబాటు కాకుండా సాగే కొన్ని వ్యాపారాలు "బంద్" అవుతాయి. జమాఖర్చులకు ఎక్కిన బ్యాంకులకు చేరని పరపతి వ్యవహారాలు కట్టడి అవుతాయి. కాని వారి స్థానే రంగంలోకి వచ్చే ఉద్యోగ బృందాలు మరొక కొత్త వర్గంగా అవాంఛనీయంగా అభివృద్ధి చెందుతాయి.

వి. వి. ఎస్.

వ్యాపార కేంద్రాలు: అనకాపల్లి-1



శ్రీ తాటికొండ నూకయ్యశెట్టి

అనకాపల్లి అనగానే బెల్లం, బెల్లం అనగానే అనకాపల్లి యెవరికైనా సాధారణంగా గుర్తుకువస్తాయి. భారతదేశం మొత్తం మీదనే బెల్లం వ్యాపారానికి అనకాపల్లి ప్రధానకేంద్రం కావడమే దానికి కారణం.

అనకాపల్లి మార్కెట్టుకు విశాఖజిల్లాలో తయారయే బెల్లమే కాకుండా, యితర జిల్లాలనుండి కూడా బెల్లం అమ్మకానికి వస్తుంది.

1971—72 సంవత్సరంలో అనకాపల్లి మార్కెట్టుకు 95,47,933 బెల్లం దిమ్మలు అమ్మకానికి వచ్చాయి. వీటి తూనికి 1,28,716 టన్నులు. విలువ రమారమి 13 కోట్ల రూపాయలు.

ఒక్కనాడు (17—3—1972) అనకాపల్లి మార్కెట్టుకు సుమారు 30 లక్షల రూపాయలు ఖరీదుచేసే 2,53,778 బెల్లం దిమ్మలు అమ్మకానికి వచ్చాయి. అనాడు మార్కెట్లోనే కాకుండా చుట్టుపక్కల రోడ్లమీద కూడా మనుషులు నడవడానికి అవకాశం లేకపోయింది.

పట్టణానికి మధ్యను ఉన్న గాంధి మార్కెట్టులో యీ వ్యాపారం అంతా జరుగుతుంది. సుమారు 55 సంవత్సరాల క్రిందట యీ మార్కెట్టు కట్టబడింది. అప్పటికీ, యిప్పటికీ వ్యాపారం యెన్నోరెట్లు పెరగడం వలన మార్కెట్టు చాలా యిరుకు అయిపోయింది.

కొత్త మార్కెట్టు

'విశాలమైన ప్రదేశంలో యింకో మార్కెట్టు కట్టడానికి తగిన దేర్పాట్లు జరుగుతున్నా'యని అనకాపల్లి ఎగ్రికల్చరల్ మార్కెట్టు కమిటీ కార్యదర్శి శ్రీడి. శ్రీరామచార్యులు చెప్పారు.

ఇక్కడ జరిగే బెల్లం వ్యాపారాన్ని 'దిగుమతి వ్యాపారం', 'యెగుమతి వ్యాపారం' అని రెండు రకాలుగా విభజించవచ్చును.

వ్యాపారస్థులు, చెరుకు పండించే రైతులను ముందుగా కావలసిన డబ్బు అప్పుయిస్తారు. బెల్లం తయారైన తరువాత రైతులు బెల్లాన్ని ఆ వ్యాపారస్థుల చేత అమ్మకం చేయిస్తారు. ఆ అమ్మకం మీద వ్యాపారస్థులు కమీషను తీసుకుంటారు. ఇది దిగుమతి వ్యాపారం.

ఇతర రాష్ట్రాలకు చెందిన వర్తకులు యెంతోమంది అనకాపల్లిలో బెల్లం కొంటారు. వారు కొన్న బెల్లం అనకాపల్లి నుండి రవాణా అయ్యేవరకూ నిలవచేయడానికి, తరువాత రవాణా చెయ్యడానికి వారికి స్థానిక వర్తకుల సహాయం తప్పకుండా ఉండాలి. రవాణా విషయంలో సహాయపడినందుకు స్థానిక వర్తకులకు వారు కొంత కమీషను యిస్తారు. ఇది యెగుమతి వ్యాపారం.

దిగుమతి వ్యాపారం

దేశపు ఆర్థికవ్యవస్థలో వర్తకులు చాలా కీలకమైన స్థానంలో ఉన్నారు. అన్ని రంగాల్లోను యెన్నో మార్పులు వస్తున్న యీ సమయంలో వర్తకుల అభిప్రాయాలను తెల్సుకోవాలనే కుతూహలం యెవరికైనా కలుగుతుంది. అందుచేత మొట్టమొదట నేను ప్రముఖ దిగుమతి వర్తకులు శ్రీ తాటికొండ నూకయ్యశేట్టిని కల్సుకున్నాను.

52 సంవత్సరాల వయస్సుగల శ్రీ శేట్టి వారి తాతగారు సుమారు 60 సంవత్సరాల క్రిందట ప్రారంభించిన వ్యాపారాన్నే కొనసాగిస్తున్నారు. స్కూలుఫైనలు వరకు చదువుకొని, 1938 వ సంవత్సరంలోనే వర్తకంలో ప్రవేశించారు శ్రీ నూకయ్యశేట్టి.

'బెల్లం వ్యాపారం అనకాపల్లి మార్కెట్టులోనే యెక్కువగా జరగడానికి కారణం యేమిటి?' అని వారిని నేను మొదట ప్రశ్నించాను.

'తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లో బెల్లం వ్యాపారానికి తగిన మార్కెట్టు సౌకర్యాలులేవు. అందుచేత అక్కడనుంచి కూడా బెల్లం యిక్కడకే అమ్మకానికి వస్తున్నది.

ఎంత బెల్లం వచ్చినా, యిక్కడ యేరోజు బెల్లం ఆ రోజునే అమ్మకం జరిగిపోతుంది. అందుచేత యీ మార్కెట్టు అందరినీ ఆకర్షిస్తున్నది.

బహిరంగ వేలంద్వారా యిక్కడ బెల్లం అమ్మకం జరగడంవలన రైతులు సరియైన ధర పొందుతారు. అమ్మకం జరిగిన వెంటనే దిగుమతి వర్తకులు రైతుకు బెల్లం దిమ్మత్తు యిచ్చి వేస్తారు. ఈ కారణంవలన అనకాపల్లి మార్కెట్టు బెల్లం వ్యాపారంలో ప్రముఖ స్థానాన్ని వహించిందన్నారు శ్రీ నూకయ్యశెట్టి.

తరువాత శ్రీ శేట్టి యిలాగ అన్నారు:

"ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలవల్ల బెల్లం ధరలో అనిశ్చిత పరిస్థితి యేర్పడుతున్నది. ఒక సంవత్సరం ధర బాగున్నా, మరొక సంవత్సరం ధర బాగా పడిపోతున్నది. దానివలన రైతూ, కమీషను వర్తకుడూ కూడా నష్టపోయే పరిస్థితి యేర్పడుతున్నది.

ధర బాగా పెరిగినప్పుడు ప్రభుత్వం బెల్లం రవాణామీద నిషేధాలు పెడుతున్నది. అందువలన ధర తగ్గుతున్నది. కాని బెల్లం ధర పడిపోయినప్పుడు మాత్రం ప్రభుత్వం యేమీ చెయ్యడం లేదు.

రైతు శ్రేయస్సు నిమిత్తం ప్రభుత్వం బెల్లానికి కనీసధరను నిర్ణయించి, ఆ ధరకు కొనడానికి ప్రభుత్వమే ఒక కార్పొరేషన్ను నెలకొల్పాలి.

రకరకాల టాక్సులు, చట్టాలవల్ల వర్తకుడు చేయవలసిన పని బాగా పెరిగిపోయింది. అందుచేత వాటినన్నిటిని సులభం చేయడం చాలా అవసరం అని కూడా అన్నారు శ్రీ నూకయ్యశేట్టి.

తరువాత నేను బెల్లం దిగుమతి వ్యాపారంలో ప్రధానపాత్ర వహిస్తున్న శ్రీ కొణతాల సుబ్రహ్మణ్యాన్ని కల్సుకొన్నాను.

45 సంవత్సరాల వయస్సుగల శ్రీ సుబ్రహ్మణ్యం పోరు పారం వరకు చదివి 1939వ సంవత్సరంలోనే వ్యాపారంలో ప్రవేశించారు.

'నేను యింకా చదువుకుందామనే అడుకున్నాను కాని మా తండ్రిగారి మాటప్రకారం నేను వ్యాపారంలో ప్రవేశించవలసి వచ్చింది' అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం.

'మీ వ్యాపారం యింత అభివృద్ధి చెందడానికి కారణం యేమిటి?' అని నేను వారిని ప్రశ్నించాను.

'కష్టపడి పని చెయ్యడం, రైతులతో మంచిగా ఉండడమే మా వ్యాపారం అభివృద్ధి చెందడానికి కారణాలు' అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం.

'కష్టపడి పనిచెయ్యడం అంటే కొంచెం వివరంగా చెప్పండి!' అని నేను తిరిగి ప్రశ్నించాను.

'అయితే రోజూ నా కార్యక్రమం వినండి' అంటూ ఆయన యిలాగ చెప్పారు.

కార్యక్రమం

ప్రతిరోజూ తెల్లవారు జామున గం3—0 లకు లేస్తాను. 4—0 వరకు కాలకృత్యాలు 5—0 లకు పూజ పూర్తిచేసుకొని కొట్టు వద్దకు వస్తాను. 5—30 వరకు దిగుమతి అయిన బెల్లం తనిఖీ చేస్తాను. 6—0 వరకు ముందురోజు వచ్చిన ఉత్తరాలకు సమాధానాలు వ్రాయించడం 7—0 వరకు ముందు రోజు జరిగిన వ్యవహారాలను మరొకసారి పరిశీలించడం 8—0 వరకు దిగుమతి అయిన బెల్లం నాణ్యాన్నిబట్టి లాట్లు వేయించడం 9—0 వరకు రైతులతో మాట్లాడడం మధ్యాహ్నం 1—0 వరకు మార్కెట్లో నిలబడి బెల్లం వేలం వేయించడం 2—0లకు యింటికి వెళ్ళి భోజనం చేసి వెంటనే తిరిగి కొట్టువద్దకు వస్తాను. 5—0 వరకు బెల్లం లాట్లు వ్రాయించడం, రైతులకు డబ్బు యివ్వడం 6—0 వరకు బెల్లం బాకీలు వసూలు చేయడం 7—0 వరకు ఆ దినం వచ్చిన ఉత్తరాలు చూడడం 8—0 వరకు యేవైనా మీటింగులు ఉంటే వెళ్ళడం, లేదా స్నేహితులతో మాట్లాడడం. రాత్రి గం 8—0 మంచి 11—0 వరకు ఆ దినం జరిగిన వ్యవహారాలు పరిశీలించడం, లెక్కలు పూర్తిచేయడం రాత్రి గం 11—0 లకు యింటికి తిరిగి వెడతాను. బెల్లం సీజనులో అయితే 12—0 గంటలు కూడా అవుతుంది. ఇదే కష్టపడి పని చెయ్యడం.

'రైతులతో మంచిగా ఉండడం అంటే యేమిటి?' అని తిరిగి నేను ప్రశ్నించాను.

'అయితే రోజూ నా కార్యక్రమం వినండి' అంటూ ఆయన యిలాగ చెప్పారు.



శ్రీ కొణతాల సుబ్రహ్మణ్యం

కార్యక్రమం

ప్రతిరోజూ తెల్లవారు జామున గం3—0 లకు లేస్తాను. 4—0 వరకు కాలకృత్యాలు 5—0 లకు పూజ పూర్తిచేసుకొని కొట్టు వద్దకు వస్తాను. 5—30 వరకు దిగుమతి అయిన బెల్లం తనిఖీ చేస్తాను. 6—0 వరకు ముందురోజు వచ్చిన ఉత్తరాలకు సమాధానాలు వ్రాయించడం 7—0 వరకు ముందు రోజు జరిగిన వ్యవహారాలను మరొకసారి పరిశీలించడం 8—0 వరకు దిగుమతి అయిన బెల్లం నాణ్యాన్నిబట్టి లాట్లు వేయించడం 9—0 వరకు రైతులతో మాట్లాడడం మధ్యాహ్నం 1—0 వరకు మార్కెట్లో నిలబడి బెల్లం వేలం వేయించడం 2—0లకు యింటికి వెళ్ళి భోజనం చేసి వెంటనే తిరిగి కొట్టువద్దకు వస్తాను. 5—0 వరకు బెల్లం లాట్లు వ్రాయించడం, రైతులకు డబ్బు యివ్వడం 6—0 వరకు బెల్లం బాకీలు వసూలు చేయడం 7—0 వరకు ఆ దినం వచ్చిన ఉత్తరాలు చూడడం 8—0 వరకు యేవైనా మీటింగులు ఉంటే వెళ్ళడం, లేదా స్నేహితులతో మాట్లాడడం. రాత్రి గం 8—0 మంచి 11—0 వరకు ఆ దినం జరిగిన వ్యవహారాలు పరిశీలించడం, లెక్కలు పూర్తిచేయడం రాత్రి గం 11—0 లకు యింటికి తిరిగి వెడతాను. బెల్లం సీజనులో అయితే 12—0 గంటలు కూడా అవుతుంది. ఇదే కష్టపడి పని చెయ్యడం.

'రైతులతో మంచిగా ఉండడం అంటే యేమిటి?' అని తిరిగి నేను ప్రశ్నించాను.

'అయితే రోజూ నా కార్యక్రమం వినండి' అంటూ ఆయన యిలాగ చెప్పారు.

దావాలేదు

'నేను వ్యాపారంలోనికి వచ్చిన యీ 33 సంవత్సరాల కాలంలోను ఒక్కసారికూడా యే రైతుమీదా దావా వెయ్యలేదు. ఒక్కసారి కొంత డబ్బు పోయినా కూడా సహించి వూరుకుంటాను. చిన్నా, పెద్దా బేదంలేకుండా ప్రతిరైతు యెడలా వ్యక్తిగతమైన శ్రద్ధను తీసుకుంటాను. అది వారికీ నాకూ కూడా సంతృప్తినీ కలిగిస్తుంది. ఇదే మా వ్యాపారం అభివృద్ధి కావడానికి కారణం' అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం.

'దిగుమతి వ్యాపారస్థుల కొట్టువద్ద దిగిన బెల్లంమీద బ్యాంకులు వోవెన్‌రోన్ సౌకర్యం కలగచేయాలి.

రైతులు వ్రాసియిచ్చిన ప్రామిసరీనోట్ల మీమీద కూడా బ్యాంకులు అప్పు యివ్వాలి అని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

—మహేష్

మన దేవతలు

వాయుదేవుడు

మన ప్రధాన దేవతలలో వాయుదేవుడు ఒకడు. ఒకడేమిటి? అతడే అందరికంటేనూ ముఖ్యుడనాలి. తిండిలేక కొన్నిదినాలు బతకవచ్చు. నీరు లేకున్నా కొంతకాలం ఉండగలం. వాయువు లేకపోతే క్షణం జీవించలేం. పాణి మరణించడమంటే ప్రాణవాయువు పోవడమేకదూ!

వాయువుకు వేగం అధికం; బలమూ ఎక్కువే; బలవేగాలతో కూడితే వాయువు పర్వతాలనుకూడా పడగొట్టగలదు. వాయుదేవుని శక్తి సామర్థ్యాలనుబట్టే అతనికి పంచభూతాలలో మూడోస్థానం లభించింది అష్ట దిక్పాలకులలోనూ ఒకడువాడు అనేకరూపాలతో వాయువు ప్రాణి శరీరాన్ని వ్యాపించి ఉంటుంది. అన్నం పక్షం కావడానికీన్నీ వాయువు ఎంతో అవసరం భగవద్గీతలోనూ 'ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్' అని యీ విషయమే చెప్పబడి ఉన్నది.

జంతువులలో జింకకు ఉన్న త్వరిత గమనం మరొకదానికి లేదు అందువలనే జింకను వాయువేగానికి పోహనంగా ఏర్పరచడం జరిగింది.

దేవతలలో వాయువే మిక్కిలి వడిగల దు. కోరి

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీసు :

10—2—2, ఏ. పి. గార్డ్సు, హైదరాబాద్—4

ఈ క్రింద వివరించిన పనులు చేయుటకు విడివిడిగా ఏ.పి.డబ్ల్యు.డి. ఎం.ఇ.ఎస్. రాష్ట్ర ఏ.డబ్ల్యు.డి. (రైల్వేలు (తగిన వర్గమువకుచెందిన) ఆమోదము పొందినట్టి కంట్రాక్టర్ల మండి సీల్డు టెండర్లు ఆహ్వానించుకోరడమైనది.

పనుల నెం.	పని వివరము	పని స్థలము	పనియొక్క సుమారు విలువ	ఇ. ఎం. డి.	పని కాల పరిమితి
1.	10,000 ఎం. టి. కపాసిటీ గల ఆహార ధాన్యముల గిడ్డంగి మరియు ఇందుకు అనుబంధ నిర్మాణములు నిర్మించుట.	పాలకొల్లు	రు. 812000	రు. 20300	12 నెలలు
2.	10,000 ఎం. టి. కపాసిటీ గల ఆహార ధాన్యముల గిడ్డంగి మరియు యిందుకు అనుబంధ నిర్మాణములు నిర్మించుట.	నిడదవోలు	805000	20200	12 నెలలు
3.	10,000 ఎం. టి. కపాసిటీ గల ఆహార ధాన్యముల గిడ్డంగి మరియు యిందుకు అనుబంధ నిర్మాణములు నిర్మించుట.	ఏలూరు	805000	20200	12 నెలలు

ఇందుకు సంబంధించిన టెండరు డాకుమెంట్లు మరియు పూర్తి వివరములను పొందగోరువారు, వారికొరకై ఒక్కొక్క పనికి రు. 50 (యాభై రూపాయలు మాత్రము) వంతున (ఈ సొమ్ము తిరుగు జమరాదు) చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీసు, హైదరాబాదు—4వారినుండి తేదీ 23—10—72 నుండి 28—10—72 వరకు ఉ. 10 గంటలు మరియు సా. 5 గంటలు మధ్య పొందవచ్చును. టెండరు డాకుమెంట్లకు దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ 20—10—72.

పైన తెలుపబడిన ప్రకారము ఆయా పనికి ఎర్నెస్టు డిపాజిట్ సొమ్మును సీనియర్ రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి చెల్లించబడు పట్లు డిమాండ్ డ్రాఫ్ట్ డిపాజిట్ యిట్ కాలీ రసీదు రూపములో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్యారంటీ గల యే షెడ్యూల్డు బ్యాంకుమీదగాని పొంది, పనిని దక్కించుకున్న ప్రతి ఒక్క టెండరునకు జతపర్చి పంపవలెను. ఎర్నెస్టు డిపాజిట్ జతపర్చి పంపని టెండర్లు నిరాకరింపబడవచ్చును.

టెండర్లు, సీలువేసిన కవర్లలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీసు, హైదరాబాద్ వారికి తేది 31—10—72 సా. 3 గంటల లోగా చేరునట్లు పంపవలెను. ఈ టెండరు అదేదినము సా. 3.30 గంటలకు తెరవబడును.

ఏ కారణములను తెలుపకనే, యెగ్జిక్యూటివ్ ఇంజనీరు, టెండరును అంగీకరించు లేక నిరాకరించు అధికారము రిజర్వు చేసికొనియున్నారు.

తగిన వర్గమువందు తాము రిజిస్టరై యున్నట్లు దాఖలాలు చూపగల తగిన వర్గము నకు చెందిన కంట్రాక్టర్లకు మాత్రమే టెండరు షెడ్యూళ్లు జారీ చేయబడును.

(బిగేడియర్ జి. ఎల్. నయ్యార్)

సీనియర్ రీజనల్ మేనేజరు.

గుంటూరు జిల్లా పరిషత్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము

టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరించిన, కుటుంబనియంత్రణ ఉపకేంద్ర భవనముల నిర్మాణమునకు సీలువేయబడిన టెండర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు—2 జిల్లాపరిషత్తు, గుంటూరు వారిచేకోరబడుచున్నవి. టెండరు స్వీకరించుటకు ఆఖరురోజు ది 20—10—72 సాయంకాలం 3—30 గంటలు. అదేరోజున 4—00 గంటలకు అప్పటికి హాజరు అయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. షెడ్యూలు ఫారములు ది 18—10—72 నుండి 19—10—72 వరకు పై కార్యాలయము పనిచేయు కాలములో పనిచేయు సమయములందు అందు నిమిత్తము నిర్ణయించబడిన రుసుము (తిరిగి వానను యివ్వబడదు) చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

పని పేరు	షెడ్యూలు ఫారం ఖరీదు	సేల్సు టాక్సు	ప్రథమ ధరావతు	పనిపూర్తి చేయవలసిన కాలము	టెండరు స్వభావము
1	2	3	4	5	6
1) పెరవలి సబ్ సెంటరు భవన నిర్మాణము.	10—00	0—50	350	3 నెలలు	యల్.ఎస్. మరియు రేటెడ్
2) రాచికింపాడు సబ్ సెంటర్ భవన నిర్మాణము.	10—00	0—50	350	3 నెలలు	"
3) చావలి సబ్ సెంటరు భవన నిర్మాణము.	10—00	0—50	350	3 నెలలు	"
4) కంభంపాడుసబ్ సెంటరు భవననిర్మాణము.	10—00	0—50	350	3 నెలలు	"
5) పెదనెమలివురి (రాజాపాలెం పంచాయితీ పరిధిలో) సబ్ సెంటరు నిర్మాణము.	10- 00	0- 50	350	3 నెలలు	"
6) మేడికొండూరు సబ్ సెంటరు భవననిర్మాణము	10—00	0—50	350	3 నెలలు	"
7) పాలడుగు సబ్ సెంటరు భవన నిర్మాణము.	10—00	0—50	350	3 నెలలు	"
8) అమీనాబాద్ సబ్ సెంటరు భవననిర్మాణము	10—00	0—50	350	3 నెలలు	"
9) పల్లపట్ల సబ్ సెంటరు భవన నిర్మాణము.	10 00	0—50	350	3 నెలలు	"
10) పిడుగురాళ్ల సబ్ సెంటరు భవన నిర్మాణము.	10—00	0—50	350	3 నెలలు	"
11) వాచేపల్లి సబ్ సెంటరు భవన నిర్మాణము.	10 00	0—50	350	3 నెలలు	"
12) లింగంపల్లి సబ్ సెంటరు భవన నిర్మాణము.	10—00	0—50	350	3 నెలలు	"
13) వెర గుడిపాడు (గురజాల పంచాయితీ పరిధిలో) సబ్ సెంటరు భవన నిర్మాణము.	10- 00	0 50	350	3 నెలలు	"
14) తాడేపల్లి సబ్ సెంటరు భవన నిర్మాణము.	10—00	0—50	350	3 నెలలు	"
15) పెదకాని సబ్ సెంటరు భవన నిర్మాణము.	10—00	0—50	350	3 నెలలు	"
16) అనంతవరప్పాడు (నల్లపాడు పంచాయితీ పరిధిలో) సబ్ సెంటరు నిర్మాణము.	10-00	0-50	350	3 నెలలు	"

( ) వి. సుబ్బారావు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు- 2,

జిల్లాపరిషత్, గుంటూరు.

5 రోజుల్లో 360 మిల్లీమీటర్ల కుంభవృష్టి

గణపవరం సమితిలో లక్ష ఎకరాల వరి పైరుకు దెబ్బ

హైదరాబాదు, అక్టోబరు 10 : గత వారంలో కురిసిన భారీ వర్షం మూలంగా పశ్చిమ గోదావరి జిల్లా గణపవరం పంచాయితీ సమితి ప్రాంతంలో లక్ష ఎకరాల వరిపంట దెబ్బతిన్నది. ఐదు రోజులలో 360 మిల్లిమీటర్ల వర్షం పడినట్లు రికార్డు అయింది. గత 30 ఏళ్ల లోనూ, ఐదురోజుల వ్యవధిలో ఇంత భారీవర్షం ఎప్పుడూ కురవలేదని చెబుతున్నారు.

పంట కాల్వలకు, మురుగు కాల్వలకు గండ్లు పడి వరిచేలు 3 నుంచి 4 అడుగుల నీరు నిలిచి పోయినందున పంటకు వచ్చిన అధిక దిగుబడి రకాల వరిపంగడాలు పూర్తి దెబ్బతిని రైతులు ఆందోళన చెందుతున్నారు. రహదార్లు కూడా దెబ్బతిని రాక పోకలకు అంతరాయం ఏర్పడింది.

కోతకు సిద్ధంగా ఉన్న ఇ.ఇ.టి. 1991 జయ మొదలైన వరిపైరుకు పెద్ద నష్టం వాటిల్లింది. ముస్సోరి వరిపైలుపోసుకునే స్థితిలో ఉన్నది. అక్కుర్తు పొట్టమీద ఉన్నాయి. వర్షం మూలంగా ఇవన్నీ దెబ్బతిన్నాయి.

ఎంతో అధిక వ్యయ ప్రయాసలకు వోర్చి పంట చేతికి వస్తుందని ఆశిస్తున్న రైతులు భారీ వర్షంతో క్రుంగి పోయారు. పొట్టి వరి రకాలు వెన్ను వరకు నీటి మునిగితే, పొడుగు రకం వరిపైర్లు వర్షానికి పడి నీటితో మునిగి పోయాయి. ఈ వర్షం 50 శాతం దిగుబడి తగ్గిపోగలదని అంచనా వేస్తున్నారు.

గణపవరం సమితి అధ్యక్షులు శ్రీ జాబిల్లి వెంకట రామయ్య. ప్రజాపక్షపు ఆఫీసరు శ్రీ ధన్వంతరిరెడ్డి వివిధ గ్రామాలలో పర్యటించి దెబ్బతిన్న పైర్లను చూచారు.

బుడిపాడు మురుగుకాల్వ క్రింద ముదునూరు, ఆకుతీగపాడు, కప్పారుపెండుపాడు, యానాలపల్లి, పరిపెళ్ల గ్రామాలు ముంపుకు గురి అయ్యాయి.

పందికోడు మురుగుకాల్వ క్రింద పడమట విప్పర్రు; గునపర్రు, సీతారామపురం, మందలపర్రు, నిడమర్రు గ్రామాలలో వరిచేలు మునిగి పోయాయి.

చిలకంపాడు, పిప్పర, వీరేశ్వరపురం, వల్లూరు, వాకపల్లి, కొమ్మర, వెలగపల్లి, వరదరాజపురం, కేశవరం, జిల్లివాకినాడ, మీనా ఎల్లూరు, కొండేపాడు, కోరుమిల్లి, రావిపాడు, బంతపల్లి, కాశిపాడు, ముద్దాపురం, కొనాల మొదలైన గ్రామాలలో నల్లకాల్వ ఎనమదుర్రు మురుగుకాల్వల పొంగడంవల్ల వరిచేలలో దాదాపు నాలుగు అడుగుల నీరు నిలిచి పోయింది.

అతివృష్టి వల్ల పిఠాపురం తాలూకాలో పైర్లకు నష్టం

పిఠాపురం, అక్టోబరు 10: అతివృష్టి వల్ల పిఠాపురం తాలూకాలో అనేక ప్రాంతాలు జలమయమై పంట చేలన్నీ వాలుగైరు లోజలమంచి నీటిలో మునిగి పాడై పోయినవి. ఇదివరకు వర్షములు లేక ఇప్పుడు అధిక వర్షములవల్ల ఈ తాలూకా రైతులంతా తీవ్ర నష్టానికి గురి అయినారు. ముఖ్యంగా గొల్లప్రోలు ప్రాంతమంతయు విపరీతమయిన వరదలకు లోనై పొలములన్నీ మేటు వేసుకొని పోయాయి. మెట్ట పైరులు, మిర్చి, ఉల్లి వేరుశనగకు విపరీతమైన నష్టం కల్గింది. ఒక్క గొల్లప్రోలు గ్రామంలోనే సుమారు 300 గుడిసెలు వర్షానికి కూలిపోయాయి. ప్రభుత్వము సత్వర సహాయము అందచేస్తూ రైతులకు విరివిగా ఋణములు ఇప్పించవలెనని పిఠాపురం శాసన సభ్యులు శ్రీ యార్లగడ్డ సూర్యనారాయణమూర్తి విజ్ఞప్తి చేస్తున్నారు. కాలువగట్టులకు, చెరువులకు పడిన గండ్లు పూడ్చించవలెనని కూడా విజ్ఞప్తి చేస్తున్నారు. శ్రీ యార్లగడ్డ సూర్యనారాయణమూర్తి వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చారు. స్వ.వి

—:o:—

కేంద్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షులుగా మీనన్

న్యూఢిల్లీ, అక్టోబరు 10 : కేంద్రనాటక సంగీత అకాడమీకి అధ్యక్షులుగా శ్రీ కె. పి. ఎస్. మీనన్ అక్టోబరు 6 నుంచి 5 ఏళ్ల పాటు నియమితులైనారు. శ్రీ మీనన్ ఇంత వరకు అకాడమీ ఉపాధ్యక్షులుగా ఉంటున్నారు.

వేల్పూరుకు ముంపు

వేల్పూరు, అక్టోబరు 10 : తణుకు తాలూకా వేల్పూరు గ్రామ మేజరు పంచాయితీ పరిధిలో వాల్కు రోజులనుండి విరామము లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గోస్తనది కాలువ పొంగి గ్రామములో నాల్గు వైపులా యున్న చెర్వులు పొంగి పల్లపు ప్రాంతము లన్నియు జలమయమైనవి. అని పంచాయితీ ఎగ్జిక్యూటివ్ అధికారి తెలుపుతున్నారు. చాలా యిండ్లు కూడా వరద మూలంగా కాళీ చేశారు. వీధులలో 4 అడుగుల లోతు నీరు నిలిచినది. ఈ అతివృష్టి వల్ల రైతులు పూడ్చిన క్రొత్త వరిపంగడాలు పండి కోతకు వచ్చినవి. నీట మునిగి మొక్కలు మొలిచి పాడై పోయాయి. చెర్వులు పొంగి పోవుట వలన చెర్వులలో పెంచిన చేపలు బయటకు కొట్టుకు పోయాయి అనిఈయన తెలియజేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఆఫీస్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (హెచ్)

ముషీరాబాద్ : హైదరాబాద్.

తేదీ 4—10—1972.

టెండరు నోటీసు నెం. 4

ఈ క్రింది పనులకు సీలువేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(హైదరాబాద్) ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్ వారిచే 19—10—72 తేదీ మధ్యాహ్నం 2—30 గంటల వరకు పి. డబ్ల్యు. డి. హైవేస్, రైల్వేలు మున్సిపాలిటీలు, మరియు ఆర్. టి. సి.లకు చెందిన రిజిస్టర్లు కంట్రాక్టరులనుంచి ఆహ్వానించబడు తున్నవి. ఇవి అదే రోజున మధ్యాహ్నం 3 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(హెచ్) ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్ వారి ఆఫీసు నుంచి 10—10—72 నుండి 18—10—72 వరకు ఆఫీసుపనిచేసే ఏ రోజున అయినా శనివారం మినహా మధ్యాహ్నం 1—10 గంటల వరకు కొనవచ్చును. ప్లానులు చూడడానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(హెచ్) వారి ఆఫీసులో లభించగలవు.

వ. నెం.	పనివివరము.	ధరావతు.	పూర్తి చేయుటకు గడువు.	టెండరు షెడ్యూలు ఖరీదు.	కాంట్రాక్టు తరహా
		రూ.		రూ. పై.	
1.	మహబూబ్‌నగర్ వద్ద డ్రైబెడ్ లేవెటరీని వెట్ బెడ్డుకు మార్చుట (సివిల్ వర్క్సు).	450	4 నెలలు	5—20	కె 2
2.	మహబూబ్‌నగర్ వద్ద డ్రైబెడ్డు లేవెటరీలను వెట్ బెడ్డుకుమార్చుట (శానిటరీ వర్క్సు.	235	2 నెలలు	5—20	కె 2
3.	అసిఫాబాద్‌వద్ద స్టాఫ్‌క్వార్టర్స్‌కు ప్రత్యేక మరవత్తులు చేయుట.	495	4 నెలలు	5—20	కె 2
4.	వనపర్తి బస్సు డిపోవద్ద స్టాఫ్ క్వార్టరుకు డ్రైబెడ్డు లేవేటరీలను సెప్టిక్ టాంకుతో ఫ్లష్ బెడ్డుకు మార్చుట.	395	4 నెలలు	5—20	కె 2
5.	హనుమకొండవద్ద డిపోయార్డుకు మరవత్తులు.	325	3 నెలలు	5—20	కె 2
6.	మెదక్ బస్సుస్టాండువద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణం.	490	3 నెలలు	5—20	కె 2
7.	హనుమకొండవద్ద స్టాఫ్‌క్వార్టర్స్‌కు అప్రోచ్ రోడ్డు నిర్మాణం.	185	2 నెలలు	5—20	కె 2

రిజిస్ట్రేషన్ ఫీజుచెల్లించి, రిజిస్టరై రిజిస్టరుకాని కంట్రాక్టరులు కూడా టెండర్లు పంపవచ్చు. ఎర్నెస్టుమని రొఖంగాని, లేదా హైదరాబాద్‌లో సొమ్ము చెల్లించబడినట్లు విధంగా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (హెచ్) ఏ. పి ఎస్ ఆర్ టి సి, ముషీరాబాద్, హైదరాబాద్ వారికి 18—10—1972 తేదీని గాని అంతకుముందుగాని శనివారం తప్ప ఏ పర్కింగు రోజున అయినా మధ్యాహ్నం 1—00 గంటల వరకు బ్యాంకు డ్రాఫ్టు ద్వారా చెల్లించ వచ్చునని యీయబడినట్లు గాని లేదా చెక్కులుగాని ఎర్నెస్టుమని క్రింద స్వీకరించబడవు. ఎర్నెస్టుమని చెల్లించనిదే టెండర్లు పరిశీలించబడవు. టెండరు షెడ్యూల్సు పోస్టుద్వారా పొందగోరువారు పోస్టేజీక్రింద లంపంగా రు. 1—50 చెల్లించాలి.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (హెచ్)

చలనచిత్ర వార్తలు

అక్టోబర్ 12 న విచిత్రబంధం

అద్వయపూర్ణ ఆర్ట్‌పిక్చర్స్ శంకర్‌మన్ సలర్‌లో నిర్మించిన 'విచిత్రబంధం' అక్టోబరు 12 న, 30 కేంద్రాలల్లో అన్నపూర్ణా ఫిలిం ద్వారా విడుదలవుతుంది.

ప్రముఖ నవలారచయిత్రి 'విజేత' యొక్క తెరరూపమే 'విచిత్రబంధం' చిత్రం. దుక్కిపాటి మధుసూదనరావు భారీవిత్తువ తయారు చేసిన యీ చిత్రానికి అదురి సుబ్బారావు దర్శకుడు. అక్కినేని, వాణిశ్రీ, ఎస్వీఆర్, గుమ్మడి, రాజబాబు, పద్మనాభం, అంజలీదేవి సూర్యకాంతం, లీలారాణి, విజయ ప్రధాన పాత్రలను పోషించారు.

'విచిత్ర బంధం'లో వాణిశ్రీ

మంచినీళ్ళ మంగయ్య

ప్రస్తుతం చలం తీసే దేవుడమ్మ చిత్రం సర్వాంగసుందరంగా, దాదాపు పూర్తి కావచ్చింది. మన ఆంధ్రదేశంలోగల మంచినీటి కొరతను సమస్యగా తీసుకొని, ఒక మంచి ఇతివృత్తం నిన్నుకొని, "మంచినీళ్ల మంగయ్య" అనే పేరిట, ఒక మంచి సందేశాత్మక చిత్రాన్ని నిర్మించడానికి పూనుకున్నాడు చలం — దాదాపు చిత్రీకరణంతా అవుట్‌డోర్. వరసగా నెలరోజుల్లో, చిత్రీకరణ పూర్తి చెయ్యాలని అతని సంకల్పం.

టి. వి కి సినిమా లేదు

అఖిలభారత సినిమా నిర్మాతల సిటింగ్ జరిగింది.

టి.వి.కి సినిమాలు విస్తే, వ్యాపార రీత్యా పెద్ద నష్టం యేర్పడుతుందని భావించి, ముమ్మరంగా చిత్రాల నివ్వకూడదని నిర్ణయించింది.

—శ్రీనివాస

విద్యశ్రీని విజయభానుగా వారించింది ఎవరు?

పత్రికల, ప్రేక్షకుల, ప్రొడ్యూసర్ ప్రోత్సాహం వల్ల ఇప్పుడిప్పుడే పైకివస్తున్న తార విజయభాను. ప్రముఖ దర్శకుడు నిర్మాత పిటాలాచార్యగారి "అగ్గిబరాట" చిత్రం ద్వారా పరిచయమైన విజయభాను ప్రస్తుతం దాదాపు పదిచిత్రాల్లో చిత్రమైన పాత్రలను పోషిస్తుంది. ఒక దాన్సు ట్రూపుతో కలిసి ప్రదర్శనలిస్తుండిన ఈమెకు సినిమాలో దాన్సు ఎలావచ్చింది? పాఠకులకు తెలియచేయడం సమంజసం.

విజయభాను

ప్ర : నిజానికి నా ప్రవేశం చిత్రంగా జరిగింది. పారాఫండ్ కలెక్ట్ చేయడానికి మా ట్రూపుతోకలిసి డాన్స్ పా గాన్సు ఇస్తుండిన నేను తిరుపతికి వెళ్లడం జరిగింది. అక్కడ శ్రీమతి కృష్ణకుమారిగారిని మా అన్నగారు గిరిధరరావు చూపించి, యిలా అన్నారు. "ఇదిగో అమ్మాయ్. అవిడ ఒక పావులర్ హీరోయిన్. నీవు గూడ సినిమాలో చేర్తే ఆలా పేరు సంపాయించవచ్చు" అంతే అప్పటివరకు సినిమా ఫీల్డుపై మోజులేని నాకు అదే ఫీల్డులో చేరాలనే క్రేజు ఎక్కువైంది.

ప్ర : మీరు నటించిన మొదటి చిత్రం? పరిచయం చేసిన వ్యక్తి?

జ : "అగ్గిబరాటా". శ్రీ పిటాలాచార్య గారు నా లోని ఇంటరెస్టును, టేస్టును చూచి, వారి చిత్రంలో అవకాశమిచ్చారు.

ప్ర : మీ స్వస్థలం? మాతృభాష? ఎన్ని భాషలొచ్చు?

జ : స్వస్థలం అనంతపురం. మాతృభాష మహారాష్ట్ర. పుట్టింది, పెరిగింది తెలుగువాట. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రవేశం ఉంది.

ప్ర : స్విమ్మింగ్, రైడింగ్‌లలో ప్రవేశం వుందా?

జ : ఉంది. దానికితోడు వీణ కూడ బాగా మీటగలను.

ప్ర : ఎలాంటి పాత్రలంటే ఇష్టం?

జ : ఒక నటి ఫలానాపాత్ర లోస్తేనే నటిస్తాననుకోవడం శుద్ధ తప్పు. ఏ పాత్ర నిచ్చినా నాకుచితంగా నటించి మెప్పించగలననే దృఢనమ్మకం వుండాలి. వాస్తవానికి నాకు పాతటిక్‌రోల్స్ అంటే మహా ప్రియం.

ప్ర : వ్యాంపు పాత్రలంటే ఇష్టమేనా?

జ : అవకాశమొస్తే తప్పక అంగీకరిస్తాను కన్నడలో పూర్ణిమ, జరిగినకథ (తెలుగు మండి రీ టేక్) చిత్రాలలో వ్యాంపు పాత్రలనే పోషించాను.

ప్ర : నటనలో ఇమిటేషన్‌పై మీ అభిప్రాయం?

జ : నటనలో ఒకర్ని అనుకరించడం అనేదాంట్లో గొప్పతనం లేదు. తనకంటూ ఒక పద్ధతిని, ప్రత్యేకతను ఏర్పరచుకోవడంలోనే వుంది నటుల నేర్పరితనం.

ప్ర : అభివృద్ధిలోకి రావాలంటే అదృష్టం అవసరమా లేక అనిరత్నకృషి అవసరమా?

జ : అదృష్టమనేది కలిసివస్తే ఆటోమెటిక్‌గా అన్నీ వాటంతటవే అబ్బుతాయి.

ప్ర : ఉన్నట్టుండి హీరోయిన్ చాన్సు తగిల్తే?

జ : దానికన్నా భాగ్యమా అని సంతోషించి నా శక్తికొంది నటించి, రక్తికట్టించడాన్కి ప్రయత్నిస్తాను.

ప్ర : మీ అసలు పేరు?

జ : విద్యశ్రీ. "ప్రతీకారం" చిత్రంలో నటిస్తుండిన సందర్భంలో నేటినేటి కమెడియన్ శ్రీ రాజబాబుగారు విజయభాను"గా పేరుమార్చారు. అప్పటినుంచే అదే పేరుతో చలామణి అవుతున్నాను.

ప్ర : మీ జీవితంలో మరపురాని సంఘటన ఏదైనా వుందా?

జ : అదే కన్నతండ్రి నేను సినిమాలో చేరానని అసహ్యించుకొని ఆర్థిక సహాయాన్ని చేయడం మానేశారు. ఆలాంటి స్థితిలో చిన్న చిన్న డ్యాన్సులుచేసి గంజినీళ్ల తాగితే చాలని తహతహలాడిన దుర్భర రోజుల్ని జీవితంలో ఏనాటికో మరువలేను.

ప్ర : మీ ఆరాధ్యదైవం?

జ : భవానీ, ఆంజనేయస్వామి. సినీ ఫీల్డులో ఎంతటైన తర్వాత వెంకటేశ్వరస్వామి.

ప్ర : చిత్రాల్లో సెక్స్‌పై మీ వ్యాఖ్య?

జ : నా మట్టుకు నేను ధరించే పాత్రలో సెక్సు ప్రపోర్షన్ విమర్శకు గురికాదనుకున్నంత వరకు నటిస్తాను.

ప్ర : ప్రస్తుతం మీరు నటిస్తున్న పాత్రల్లో వెరైటీ వుందా?

జ : ఒకటి రెండు పాత్రల్లో వుంది. ఎక్కువగా కామిక్‌రోల్స్ ధరిస్తున్నాను.

ప్ర : మీరు ఎవరికైనా ఋణపడివున్నారా?

జ : నన్ను సినిమాకి పరిచయం చేసిన శ్రీ పిటాలాచార్యగార్కి, నన్ను ప్రబలంగా ప్రోత్సహిస్తూ వాలో శిల్పాన్ని, ఉద్రేకాన్ని కల్గించి ప్రేక్షకుల మెప్పిపొట్టు నటింపచేసిన, చేస్తున్న శ్రీవై. వి. రావు, శ్రీ జగ్గయ్య శ్రీ రాజబాబు, శ్రీ ప్రత్యగాత్మ, శ్రీ కె యస్. ప్రకాశరావు గార్లకు నేనెంతో ఋణపడివున్నాను వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. —శ్రీనివాస

ముల్కీ నిబంధనల సమస్య

సుప్రీంకోర్టు తీర్పువల్ల మరల 1956 స్థితి: ఆంధ్ర రాజకీయ వేత్తలకు విజ్ఞప్తి

గుంటూరు, అక్టోబరు 10: ముల్కీ నిబంధనలను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పువల్ల మరల 1956 నాటి స్థితి ఏర్పడిందని శాసన సభ్యుడు శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం చెప్పారు.

ఒక ప్రకటనలో శ్రీ వెంకటరత్నం ఇంకా ఇలా అన్నారు. పరిణామాలే చాలా కాలం నుంచి తెలంగాణేతర ప్రజలు మూగగా బాధ అనుభవిస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో కార్యాలయాలను, పరిశ్రమలను కేంద్రీకరించడం వలనను, తెలంగాణా నుండి తరిమివేయబడిన ఉద్యోగులను తీసుకొనవలసి వచ్చినందువలన తెలంగాణేతర ప్రాంతం ఆర్థిక వ్యవస్థ ఉద్యోగ పరిస్థితి బాగా దెబ్బతిన్నది. కొన్ని సంవత్సరాల వరకు కొత్తవారిని తీసుకునే అవకాశం లేదు.

కృత్రిమ సమైక్యత పేరులో శాశ్వతమైన ఆనుమానాలు పుండటం కన్న సుస్థిరము, సంతోషకరమైన స్థితి మంచిది. సార్థకమైన సమైక్యత సాధ్యం కాకపోతే మంచి ఇరుగు పొరుగు వారిగా బ్రతుకటం మేలు.

స్వార్థాన్ని విసర్జించి, తమ భవిష్యత్, దృష్ట్యా ఈ సమస్యకు శాశ్వతమైన పరిష్కారం సాధించవలసిన సమయం ఆసన్నమైందని తెలంగాణేతర ప్రాంత రాజకీయ వేత్తలకు శ్రీ వెంకటరత్నం విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 10:

సింథటిక్ డ్రగ్స్‌సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సి. సోలంకి మెకానికల్ 1973 సంవత్సరానికి గాను, కలకత్తాలోని ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్ కౌన్సిల్ వారి మెడల్‌కు ఎన్నికయ్యారు. శ్రీ సోలంకి ప్రతిభావంతుడైన ఇంజనీర్ ఆయనకు 16 సంవత్సరాల అనుభవం ఉన్నది. ప్రైవేట్, పబ్లిక్ రంగాలు రెంటిలోనూ ఆయన పనిచేశారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులను సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లను పర్చేస్ ఆఫీసర్ (ఎం ఎల్), ఏ పి ఎస్ ఆర్ టి సి, ముషీరాబాద్, హైదరాబాద్—20వారికి 9—11—1972 తేదీలోపు అందునట్లు కోరబడు చున్నవి.

వ.నెం.	వివరములు		క్వాంటిటి
1.	ట్రాలీ జాక్ 5 టన్	.....	32 నెం.
2.	కార్ వాషింగ్ ప్లాంట్స్	.....	10 నెం.
3.	జెబిబి క్రేన్ 2 టన్	.....	9 నెం.
4.	బాటరీ ఛార్జర్స్	.....	8 నెం.
5.	పుల్లింగ్‌అండ్ లిఫ్టింగ్‌మెషిన్ పోర్టబుల్	.....	9 నెం.
6.	టో—యిన్ గేజెస్	.....	15 నెం.
7.	గ్యాస్ వెల్డింగ్ నాజిల్ సెట్.	.....	7 నెం.
8.	అన్‌విల్ ఫార్ బ్లాక్ స్మిత్	.....	11 నెం.
9.	ఇంజెక్టర్ టెస్టర్	.....	12 నెం.
10.	ఎలెక్ట్రిక్ ఆర్క్ వెల్డింగ్ ప్లాంట్.	.....	2 నెం.
11.	బాండ్‌సా అండ్ సర్క్యులర్‌సాషార్పెనింగ్ మెషిన్	.....	ఒక్కొక్కటి వంతున
12.	పంచింగ్ టైప్ కార్డ్సుకు బ్లాక్	.....	2 నెం.
13.	న్యూమాటిక్ రివెట్టర్ పోర్టబుల్	.....	6 నెం.
14.	లిఫ్టింగ్ హాయిస్ట్—2 టన్	.....	ఒక్కొక్కటి వంతున.
15.	సర్క్యులర్‌సా మెషిన్ పర్ వుడ్ కట్టింగ్.	.....	ఒక్కొక్కటి వంతున
16.	బాండ్ సా మెషిన్ ఫర్ వుడ్ కట్టింగ్	.....	ఒక్కొక్కటి వంతున.
17.	షిరింగ్ మెషిన్	.....	2 నెం.
18.	క్రాంక్ షాఫ్ట్ గ్రైండర్	.....	2 నెం.
19.	బెండింగ్ మెషిన్	.....	2 నెం.
20.	జాక్‌హైడ్రాలిక్ 15 టన్స్	.....	4 నెం.
21.	ఎలెక్ట్రిక్ బ్లోయర్స్ 2 అం.	.....	4 నెం.
22.	ఎలక్ట్రిక్ బ్లోయర్స్ 4 అం.	.....	2 నెం.
23.	ఇండస్ట్రియల్ అల్యూమినియం లాడర్ 10' to 40' రేంజి	.....	ఒకటి.
24.	స్పాట్‌వెల్డింగ్ మెషిన్	.....	ఒకటి
25	డై కాస్టింగ్ మెషిన్ (న్యూమాటిక్)	.....	ఒకటి
26.	టిల్టింగ్ ఫర్నస్ అయిల్ ఫైర్డ్	....	ఒకటి
27.	న్యూమాటిక్ హామర్ 14 lbs.	...	ఒకటి
28.	రెడియేటర్ రిపేరింగ్ అండ్ టెస్టింగ్ ఎక్విప్ మెంటు	.....	ఒకటి
29.	బ్యాంక్ మెటల్ హోక్—సామెషిన్.	...	ఒకటి
30.	టెస్టింగ్ ఫర్ స్టార్టర్, డైనమో, రెగులేటర్ ..		ఒకటి
31.	టవర్ 10 టన్ కెపాసిటి	.....	ఒకటి.
32.	"TRAUBB" మాస్‌ప్రొడక్షన్‌మెషిన్		ఒకటి
33.	బెంచి గ్రైండర్ డబుల్ ఎండ్.	.....	6 నెంబర్లు
34.	వోవన్ (ఎలెక్ట్రికల్—అల్యూమినియం అల్లాయ్ కరగించుటకు.)	....	1 నెం.
35.	సర్క్యులర్ సా మెషి

PATENT PENDING

రోజుకు నాలుగు నుండి ఆరు ఎకరాల ప్రయోగానికి ఉపయుక్తం అది ఎన్నటికీ చెడదు అంటారు.

కీటక నాశని ప్రయోగ విధానమును అభివృద్ధి కరంగా మార్చివేసింది.

నివారణ మైక్రాన్ తేలిక నడపబడే స్ప్రేయర్.మరియు డస్టర్

ఎక్కువ పని చౌక ధర అన్నిటికంటే అత్యుత్తమం దృఢత్వంలో అత్యుత్తమం

విర్మించువారు: టాషిజి ఎంటర్ ప్రైసెస్ ఓ.1, హంబ్ పారిశ్రామిక ఇంక్రిడియల్ ఎస్టేట్. మహేశ్ నగర్, అంధేరీ - కుర్లా రోడ్, బొంబాయి-400 059

లభించు స్థలములు:
1. మెస్సర్స్ నాళం అలంవారి & సన్సు కం., కెనాల్ రోడ్, విజయవాడ.
2. మెస్సర్స్ ఏ. వి. నరసింహారావు పట్టణ బజారు, గుంటూరు.
జిల్లా డిస్ట్రిబ్యూటర్షిప్‌నకు వివరణలు పంపగోరడమైనది.

దంతవైద్యులు అంటున్నారు
నియమానుసారం రోజూ పళ్లు ఇరుళ్లు తోముకుంటే, ఇరుళ్ల బాధలను దంతక్షయాన్ని అరికట్టుతుంది.
ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును సక్రమంగా రోజూ వాడుచుండె ఒక వ్యక్తి అయాచితంగా అంటున్నాడు.

"కమ్రీయముగా తయారు చేయబడిన మీ ఫోర్‌హెన్స్ పేస్టును అందు బాటులోనికి తెచ్చినందుకు మీకు కృతజ్ఞుడను. దీనిని నేను కనంద్రరములకు పైగా వాడుచున్నాను. ఇది నాకత్యంత ప్రీతిపాత్రమైనదగుటచే, బొంబాయి పట్టణ మందలి నా కొద్ది మంది మిత్రులు కూడ ఫోర్‌హెన్స్‌ను వాడనారంభించారు."

"మీ పళ్లు మరియు ఇరుళ్లు మరింత శుభ్రపడుటకు మీకు కోరదగిన కర్ర" అనే ఉచిత దిన్న పుస్తకము కోసం 25 పైసల తపాలా బిళ్లలను, మేనర్స్ డెంటల్ అత్యుత్తమ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10031 బొంబాయి-18 పంపండి. 11 భాషలలో లభించుచున్నది.

(సంతకం/-) ఎమ్.ఎ. ఆనందరామన్, బొంబాయి
(శ్రీ మేనర్స్ అండ్ కం. లి., వారి ఏ ఆఫీసులో నైనా ఈ ప్రశంసా పత్రాలను చూడవచ్చును)

తక్షణ దంత సంరక్షణ కోసం, ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హెన్స్ టూత్-ఎక్స్ టూత్‌బ్రష్‌ను, రాత్రి, పుదయం, ఉపయోగించండి.... నియమానుసారంగా మీ దంత వైద్యుని వద్దకు వెళ్లండి!

ఫోర్‌హెన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

104F-102 Tel.

మీ ఒళ్ళు నొప్పి అంతా

ఒకే ఒక సారిడన్‌తో పటుమాయమై పోతుంది

ఒకే ఒక సారిడన్ చాలును 'లోప్' తయారి

నటుడు...నాగంకలా
శంకు మార్కు చేనేత లుంగీలు
K.E.Ma. ABOOBACKER
నటుడూ...నాగరికతా
మీ అభిమాన తెరనాయకుని నవ్యతా నాగరికతా మీరికూడా కావచ్చు, శంకు మార్కు చేనేత లుంగీలు వివిధ రకాలతో మీకు లభ్యమవుతాయి.
శంకు మార్కు చేనేత రుమాళ్లు, ధోవతులు, చొక్కాలు మరియు చీరలు కూడా లభ్యమవుతాయి.
మహమ్మద్ అబూ బేకర్ అండ్ కంపెనీ
95, తంబుచెట్టి వీధి, మదరాసు-1.
బ్రాంచీలు: కలకత్తా, బొంబాయి, మధురై, క్విలన్.
శంకు మార్కు మీ మనస్సుని గొప్పగా ఉంచుతుంది.
'ఎంగ మామా'

వేటపాలెం గ్రంథాలయ స్వర్ణోత్సవాలు:

విద్యా సంస్కరణలకు ప్రభుత్వం పై ఒత్తిడి: ప్రజలకు మూర్తిరాజు విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

చీరాల, అక్టోబరు 10: వేటపాలెంలోని సరస్వతినికేతన్ గ్రంథాలయ స్వర్ణోత్సవాలకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ మూర్తిరాజు మొన్న సాయంకాలం ప్రారంభోత్సవం చేస్తూ, విద్యా రంగంలో సంస్కరణల నిమిత్తం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజలు కష్టించి పని చేయడం నేర్చుకోవాలంటూ, భూమి లేకపోతే జీవించలేమన్న భ్రమను తొలగించడమే ప్రస్తుత భూసంస్కరణల ఉద్దేశమన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి గాంధేయ విధానంలోని కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం ప్రస్తుతం గుర్తించిందన్నారు.

ఈ సభకు ప్రభుత్వ గ్రంథాలయశాఖ డైరెక్టర్ శ్రీ కె. వి. వి. సుబ్బరాజు అధ్యక్షత వహిస్తూ, స్థానిక గ్రంథాలయ సంస్థనుంచి ఈ గ్రంథాలయానికి ప్రస్తుతం ఏటా యిస్తున్న వేయిరూపాయల గ్రాంటును కొనసాగించగలమన్నారు. ఈ ఏడాది హెచ్చు ఆర్థిక సహాయం చేయడానికి కృషిచేయగలమని ఆయన హామీ ఇచ్చారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, శ్రీమతి గిరి ఇథియోపియా, జాంబియా, టాంజానియాలలో తమ 13 రోజుల అధికార పర్యటనను ముగించుకొని ఈ నెల 6వ తేదీన న్యూఢిల్లీకి తిరిగి వచ్చినప్పుడు వారికి విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రభృతులు స్వాగతమిచ్చినప్పటి చిత్రం.

ప్రాచీన గ్రంథాలయాలకు రికరింగ్ గ్రాంట్లు

బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నందున అర్హత గల గ్రంథాలయాలకు తగిన సహాయం జరగడం లేదని శ్రీ సుబ్బరాజు పేర్కొన్నారు. ఏభై ఏళ్లనుంచి ఉండి, ప్రజలకు మంచి సేవ చేస్తున్న గ్రంథాలయాలకు ప్రతిఏటా గ్రాంట్లు ఇవ్వాలనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన వెల్లడించారు.

సరస్వతినికేతన్ కార్యదర్శి శ్రీ అడుసుమిల్లి శ్రీనివాసరావు స్వాగతం చెబుతూ రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలనుంచి, ఇతర రాష్ట్రాలనుంచి పరిశోధన చేసే విద్యార్థులు ఈ గ్రంథాలయాన్ని వినియోగించుకొంటున్నారనీ, కొన్ని సందర్భాలలో పోస్ట్‌ద్వారా పుస్తకాలు పంపే ఏర్పాటు కూడా ఉన్నదనీ చెప్పారు. ఈ గ్రంథాలయాన్ని స్వాధీనం చేయవలసినదిగా ప్రభుత్వం ఇటీవల కోరిందనీ, కాని పౌరులు యీ ప్రతిపాదనను ప్రతిఘటించారనీ అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, గ్రంథాలయోద్యమం స్వాతంత్ర్య ఉద్యమానికి మంచి చేయూత ఇచ్చిందన్నారు. నేటి తరం వారిలో ధైర్యసాహసాలను, దేశభక్తిని ఇనుమడింపజేయడానికి మహనీయుల జీవిత చరిత్రలను ప్రచురించాలని సూచించారు. ప్రస్తుత అవాంఛనీయ విద్యావిధానానికి రాజకీయ వాదులే కారణమంటూ, వారి నాయకత్వాన్ని నిలుపుకొనడానికి ఈ విధానాన్ని కావాలని ఈ విధంగా ఉంచారన్నారు.

ఎస్. ఎస్. సి., హెచ్. ఎస్. పరీక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 10: 1972 అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కావలసిన ఎస్.ఎస్.సి., హెచ్.ఎస్., ఎం.పి., (ఆంధ్ర, తెలంగాణా) అనుబంధ పరీక్షలు 26వ తేదీకి వాయిదా పడినట్లు ప్రభుత్వ పరీక్షల కమీషనర్ కార్యదర్శి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. టైమ్‌టేబిల్ వరుసక్రమంలో మార్పు వుండదు కాని ప్రభుత్వం సెలవు దినాల్లో పరీక్షలు వుండవు. అయితే నవంబర్ 11వ తేదీ రెండవ శనివారం మాత్రం పరీక్ష వుంటుంది.

పి. యు. సి. పరీక్షలు

1972 డిశంబర్ 3 నుంచి ప్రారంభమయే పి. యు. సి. పరీక్షలలో (హ్యూమనిటీస్, సైన్స్) పాల్గొనగోరే అభ్యర్థులు పరీక్ష రుసుం చెల్లించడానికి గడువు తేదీ పొడిగించారు.

ఇప్పుడు చలానా ద్వారా పరీక్ష రుసుం చెల్లించడానికి గడువు తేదీ అక్టోబరు 18. లేట్ ఫీజు 5 రూపాయలతో గడువు అక్టోబరు 25వ తేదీ. 50 శాతం అదనపు పరీక్ష రుసుంతో గడువు తేదీ అక్టోబరు 30. నూరు శాతం అదనపు చెల్లింపులతో గడువు తేదీ నవంబర్ 3 అని ఉస్మానియా విశ్వవిద్యాలయం పాలక కంట్రోలర్ తెలుపుతున్నారు.

డిశంబర్ 4 నుంచి ప్రారంభమయే బి. ఏ, బి. ఎస్. సి., బి. కాం పార్టు 1, పార్టు 2 పరీక్షలలో పాల్గొనే అభ్యర్థులు పరీక్ష రుసుం చెల్లించడానికి గడువు తేదీ లేట్ ఫీజు 5 రూపాయలతో అక్టోబరు 18 వరకు పొడిగించినట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల కంట్రోలర్ తెలిపారు.

—:o:—

అగ్ని ప్రమాదంలో 12 మాసాల పసిపాప మృతి

ఆంధ్ర పత్రిక ప్రత్యేక ప్రతినిధి

హైదరాబాద్, అక్టోబరు 10: గత మంగళవారం నాడు మెదక్ జిల్లా ఆళ్లదుర్గ పోలీస్ స్టేషన్ కిందవున్న పాలడుగు గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి హరిజన వాడలో 17 గుడిసెలు దగ్ధమైన సందర్భంలో 12 మాసాల పసిపాప మరణించింది. మరి ముగ్గురు గాయపడారు.

గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

వివాహమునకు ముందు — వెనుక
పురుషత్వంతక్కువ, గవర కాలమందు సప్రీతి, శుక్ల నష్టము, రాల బలహీనత ఇటువంటి అన్ని గుణములు కలవారు మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతంచేసి కొనుటకు సెక్స్‌స్పెషలిస్ట్ డాక్టర్ చౌదరీలను సంప్రదించి వారి చికిత్స పొందండి.
సూరజ్ చౌదరి డిస్పెన్సరీ,
డిస్ట్రిక్ పంచాయితీ ఆఫీసు ఎదుట, 43/114, నరసింగరావుపేట, కర్నూలుఅండ్ మదీనావాక్షన్ ప్రక్కన, ట్రంక్‌రోడ్ నెల్లూరు

అక్టోబర్ 14 విడుదల!
దాంపత్య జీవితంలో అరుదైన వన్నెల నాబగుతో కమ్మటి కైరటాల మేళవించిన అపూర్వ కళా!
ప్రసాద్ మూవీస్ సమర్పించు
షాదీ కి బాద్
తారాగణం: కలర్ దర్శకుడు L.V. ప్రసాద్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
రాజశ్రీ జితేంద్ర
రాజశ్రీ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్

రేపే విడుదల!
ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	-	శ్రీ విజయా టాకీస్
గుంటూరు	-	శ్రీ విజయా టాకీస్
నెల్లూరు	-	రంగ మహల్
రాజమండ్రి	-	వీరభద్రా పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	-	క్రౌన్ టాకీస్
విజయనగరం	-	లక్ష్మీ సరస్వతి టాకీస్
శ్రీకాకుళం	-	సీతారామ టాకీస్
అమలాపురం	-	వెంకటేశ్వర టాకీస్
అనకాపల్లి	-	ప్రమీలా మహల్
భీమవరం	-	స్వామీ జీ టాకీస్
తణుకు	-	రాయల్ టాకీస్
తాడేపల్లిగూడెం	-	రేలంగి చిత్రమందిర్
ఏలూరు	-	విశ్వశాంతి థియేటర్
మచిలీపట్టణం	-	వెంకటేశ్వర టాకీస్
గుడివాడ	-	భాస్కర్ టాకీస్
తెనాలి	-	వీనస్ పిక్చర్ ప్యాలెస్
చీరాల	-	మోహన థియేటర్
ఒంగోలు	-	జయరాం టాకీస్
★	★	★ ★
తిరుపతి	-	వెంకటేశ్వర టాకీస్
కడప	-	రహమతియ పిక్చర్‌ప్యాలెస్
కర్నూలు	-	అలంకార్ టాకీస్
అనంతపూర్	-	వెంకటేశ్వర టాకీస్
బళ్ళారి	-	మోతి థియేటర్
★	★	★ ★
హైదరాబాద్	-	శాంతి థియేటర్
హైదరాబాద్	-	శ్యామ్ థియేటర్
సికింద్రాబాద్	-	థియేటర్ అంజలి
వరంగల్	-	కాకతీయ పిక్చర్ ప్యాలెస్
ఖమ్మంమెట్టు	-	అంబే పిక్చర్ ప్యాలెస్
నిజామాబాద్	-	అశోక్ టాకీస్

అన్ని కేంద్రములలో (12, 13, 14, 15, 16, 17, 18 తేదీలలో ఉదయం ఆటలు కలవు

అన్నపూర్ణ ఆర్ట్ పిక్చర్స్
విచిత్రబంధం
కలర్
నిర్మాత D. మధుసూదనరావు B.A.
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
అద్భుత శిల్పి మురళీ
అతిత్వరలో ప్రారంభ చిత్రం
విశాఖపట్నం - జోతి థియేటర్

ఉబ్బసంతో బాధపడువారు
తేది 23.10.72 పూర్ణిమనాటిరాత్రి ప్రఖ్యాతహిమాలయ పోషధం పాలతోసేవించిన ఉబ్బసం, గుండెపడిశం, దగ్గు తగ్గిపోవును. ఇంగ్లీషులో వెంటనే వ్రాయండి.
ri Mahatma Sidh Baba Sewa Ashram, (Ur) Chitrakot

ఆరోగ్యంగా వుండేందుకుమార్గదర్శకులు
డా. రాజ్ Govt. Regd. సెక్స్ స్పెషలిస్ట్
(పురుష లోప నివారణ నిపుణులు సంప్రదించువేళలు: ఉ.8—1, సా. 4—9.30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ—3
ఫోన్: 74658

దుర్భిక్ష నివారణ

కృష్ణాజిల్లాలో సహాయ చర్యలకు రు 80 లక్షలు

(స్వకీయ విలేఖరి)

బందరు, అక్టోబరు 10: కృష్ణా జిల్లాలో దుర్భిక్ష నివారణ సహాయ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రాంట్ల నుంచి జిల్లాలోని 9 మెట్ట ప్రాంతాలకు ఈ క్రింది విధంగా జిల్లా కలెక్టర్ శ్రీ జి. కుమారస్వామి రెడ్డి డబ్బును కేటాయించారు.

ప్రతి ప్రాంతానికి ఎదురుగా పేర్కొన్నది సమితి పనులకు కేటాయించిన మొత్తం, బ్రాకెట్లలోనివి జిల్లాపరిషత్ పనులకు కేటాయించిన మొత్తం.

నూజివీడు ప్రాంతం—సమితి పనులకు రు. 68850 (పరిషత్ పనులకు రు 195000) తిరువూరు ప్రాంతం రు 43855 (రు. 248000) విస్సన్నపేట—రు 30238 (రు. 402328), గన్నవరం రు 218870 (రు. 120000), నందిగామ రు 496212 (రు 80000), కంచికచర్ల రు 387200 (రు 150000), విజ్జల్లు రు 349295 (రు. 80000), పెనమలూరు రు 505500 (రు 230000), కంకిపాడు రు 65000.

సమితి పనులకు మొత్తం రు 3457150 జిల్లాపరిషత్ పనులకు రు 1313000 కేటాయించారు.

విజయవాడలో రోడ్డు పనులకు రు. 4.6 లక్షలు

ఈ క్రింద పేర్కొన్న అదనపు కేటాయింపులు కూడా చేశారు.

నందిగామ తాలూకా మొదలైన చోట్ల నాగార్జునసాగర్ కాల్వ పనులకు రు 2 లక్షలు నందిగామతాలూకా మొదలైన చోట్ల పంపింగ్ పథకాలకు రు 116000, విజయవాడలో రోడ్డు పనులకు (మొగల్‌రాజపురం నుంచి రింగ్‌రోడ్డుకు రోడ్డు నిర్మాణానికి రు 2.5 లక్షలు సహా) రు 460000, ప్రధాన చెరువుల మరమ్మతులు, అభివృద్ధికి రు 461000 రైతులకు తక్కావీ బుణాలకు రు 4 లక్షలు. తిరువూరు తమ్మిలేరు ప్రాజెక్టుకు రు—270000, కొండపల్లి ప్రాంతంలో రోడ్డు అభివృద్ధికిగాను ఆటవీ శాఖకు రు 87000.

రోడ్ల భవనాలకు రు 1329000/6నిలో తిరువూరు—రాజవరంరోడ్డుకు రు 127000 నందిగామ—పోకూరురోడ్డుకు రు 150000 మధిరకంచికచర్ల రోడ్డుకు రు 120000, ఇబ్రహింపట్నం—కొండూరు రోడ్డుకు రు. 120000.

కంచికచర్ల—పత్తనాయిరోడ్డుకు రు—10000 కేటాయించారు.

మొత్తం కేటాయించిన సొమ్ము సుమారు రు 80 లక్షలు.

కృష్ణాజిల్లాలో రెవిన్యూ బోర్డు సభ్యుని పర్యటన

రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎస్. కె. సిన్హా నేటి సాయంత్రం జగ్గయ్యపేట వస్తున్నారు. ఆయన త్రోవలోను, కృష్ణా జిల్లాలో నందిగామ, తిరువూరులలోను పశ్చిమ జిల్లాలోని చింతలపూడి జంగారెడ్డిగూడెం లోను జరుగుతున్న సహాయ చర్యలను పరిశీలిస్తారు. ఈయన పర్యటన 13వ తేదీతో పూర్తవుతుంది.

—:o:—

భద్రాది ఆదాయం

హైదరాబాద్, అక్టోబరు 10: భద్రాద్రి రామాలయానికి 1972 సెప్టెంబరు మాసంలో రు. 50,991.21 లు ఆదాయం వచ్చిందనీ గతసంవత్సరం ఇదేకాలంలో రు. 40,872.23 ఆదాయం వచ్చిందని దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ నాగిరెడ్డి ఇక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

8.33 శాతం బోనస్ చెల్లింపు: ఆర్. టి. సి. ఉద్యోగుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 10: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సంఘం మొన్న ఇక్కడ సంఘ అధ్యక్షుడు డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ అధ్యక్షతన సమావేశపై, తమకు 8.33 శాతం బోనస్ ప్రకటించాలని 1971—72 సంవత్సరానికి ఇదివరకే చెల్లించిన 4 శాతం బోనస్‌కు దీనికి సదరు వ్యత్యాసం మొత్తాన్ని వెంటనే చెల్లించాలని కోరారు.

ఈ కోర్కె సాధనకు రాష్ట్రం అంతటా అక్టోబర్ 13న బోనస్ దినం జరపాలని ఆ రోజు సమావేశాలు జరిపి తీర్మానాలు చేసి, స్థానిక డిపో అధికారులకు వినతి పత్రాలు సమర్పించాలని తమ శాఖలను సంఘం ఆదేశించింది.

ఈ సంఘం ధరల పెరుగుదల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, ఉద్యోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిశీలించాలని కోరింది.

లైంగికశక్తి తగ్గించి దోమల నిర్మూలన

న్యూఢిల్లీ, అక్టోబరు 10: డి.డి.టి. వంటి క్రిమిసంహారక రసాయనాలవల్ల దుష్ఫలితాలు కలుగుతున్నాయనితెలియరావడంవల్ల శాస్త్రవేత్తలు క్రిమి, కీటకాల నాశనానికి కొత్త పద్ధతులు అన్వేషించారు. ఫలితంగా దోమలనే గాక ఈగలు, చిమ్మటలు, కుమ్మరి పురుగులు తదితర కీటకాల నిర్మూలనకు కొత్తరకం పద్ధతులు కనుగొనడం సాధ్యమైంది.

కీటకాల లైంగిక జీవితంలో మార్పులు తేవడం, మగ కీటకాలను లేసర్ కిరణాల సహాయంతో నృత్యపు వైపు ఆకర్షించడం ఈ పద్ధతుల్లో ఉన్నాయి. వీటిలో మూడు రకాలను పరీక్షించి, భారత్‌లో అన్నింటికన్నా హెచ్చుగా వీరికాకు కలిగిస్తున్న దోమల నిర్మూలనకు అని పనికి సహాయపడు బుజువు చేయడం జరిగింది.

పాక్షికంగా మగతనం నిర్మూలింపబడిన మగదోమలను దోమలు బాగా ఉండే ప్రాంతాల్లోకి పెద్ద సంఖ్యలో వదిలితే తర్వాతితరం సంఖ్య తగ్గిపోనడమేగాక కొత్తతరంలో కొంత భాగం పాక్షికంగా మగతనం కోల్పోయి జన్మించడంకూడా జరుగుతుంది. కీడ్రిహరాలు గడిచేసరికి ఆరోగ్యం గల మగదోమలు లేక ఆ ప్రాంతంలో దోమజాతే నశించిపోతుంది.

దోమల రక్తం పీల్చరంపే కొన్ని పరాన్న భుక్కాలైన కీటకాలను దోమలున్న స్థలంలో విడుదల చేయడం పద్ధతి. మిడ్నోలు అనే చిన్నచేప కూడా దోమలను భక్షిస్తాయి. ఇలాంటి 3 పద్ధతుల చేపలను పరిశీలిస్తే ఒక ఎకరం ప్రాంతంలో ఏడాదిపాటు దోమలనేవే ఉండవు.

మగతనం తగ్గించే పద్ధతి ఇతర కీటకాల విషయంలో కూడా పరీక్షించి చూడడం జరుగుతున్నదిగాని, ఆడ కీటకాల ఆడతనం తగ్గించడం ఇంత కన్నా తేలిక అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

ఆడఈగలు ఒకటికన్నా హెచ్చు సార్లు మగఈగలతో కలవక పోవడానికి మగ ఈగల నుంచి నాటికి బదిలీఅయ్యే హిస్టామిన్ అనే రసాయనం కారణం. దానిని ప్రయోగశాలలో తయారుచేసి ఆడ ఈగల మీద చల్లితే అవి మగ ఈగలను దగ్గరకు రానివ్వవు గనుక కాలక్రమాన ఈగలజెడద తగ్గిపోతుంది.

పెక్కు రకాల కీటకాలు ఫెరోమోన్స్ అనే పదార్థాన్ని గాలిలోకి చిమ్మి మగ కీటకాలను తమవైపు ఆకర్షిస్తాయి. కీటకాలందే చోట్ల ఉచ్చులు పన్ని మగ కీటకాలను వాటివైపు ఆకర్షించడానికి రసాయనరూపంగా తయారు చేసిన ఈ పదార్థాన్ని ఎరగా ఉపయోగించవచ్చునని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. చిమ్మటలను ఆకర్షించడానికిలాంటి పదార్థం యిప్పుడు అమెరికాలోఅమ్ముతున్నారు.

[illegible] పురుగులో కూడాఇలాంటి పద్ధతి ఉపయోగపడుతుంది.

ఇక చీడకీటకాలతో ఆడ, మగ చిమ్మటలను పృథక్కరించి పురుగర్చించవచ్చు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.